అగ్రనేత
తెలుగు దిన పత్రిక
TELTEL/2015/66279
రంగారెడ్డి సంపుటి: 09 సంచిక :137 ఎడిటర్ : ఉప్పుగల్ల సంతోష్ కుమార్ తేది: గురువారం 25-07-2024 పేజీలు:4 వెల: 2.00

## హైదరాబాద్‌లో అగ్నిప్రమాదం.. తగలబడుతున్న ఫర్నిచర్ గోదాం

హైదరాబాద్: హైదరాబాద్ నగరంలోని జియాగూడ గోపీ హెూటల్ ఎదురుగా ఉన్న అపార్ట్‌మెంట్లో ఎలక్ట్రిక్ షార్ట్ సర్క్యూట్ జరిగింది. బుధవారం తెల్లవారుజామున ఈ భారీ అగ్ని ప్రమాదం సంభవించింది. దీంతో అపార్ట్‌మెంట్లోనే ఫర్నిచర్ తయారీ గోడౌన్ ఉండడంతో దానికి మంటలు అంటుకున్నాయి. ఇట్లా పెను మంటలు అలుముకున్నట్టు తెలుస్తోంది. ఈ అగ్ని ప్రమాదంలో దాదాపు 15 మందికి తీవ్ర గాయాలైనట్టు సమాచారం. 8 అంబులెన్సులు, నాలుగు ఫైర్ ఇంజన్లతో మంటలార్పే పనులు చేపట్టారు. అపార్ట్‌మెంట్లో చిక్కుకున్న వారికి బయటకు తీసుకొస్తున్నారు. గంట సేపటి నుంచి మంటలు అదుపులోకి రాలేదు. దీనికి సంబంధించి మరింత సమాచారం తెలియాల్సి ఉంది.

# అన్ని రాష్ట్రాల పేర్లనూ ప్రస్తావించలేం..



న్యూఢిల్లీ, తమ ప్రభుత్వ లక్ష్యాలను వివరిస్తూ కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ (నిర్మలా సీతారామన్) ఈ ఆర్థిక సంవత్సరంలో 2024-25కి సంబంధించిన పూర్తి స్థాయి బడ్జెట్‌ను మంగళవారం పార్లమెంట్‌లో ప్రవేశ పెట్టిన విషయం తెలిసిందే. వరుసగా ఏడోసారి వార్షిక పద్దును ప్రవేశపెట్టిన ఆమె వికసిత్ భారత్ లక్ష్యసాధనలో భాగంగా అన్ని రంగాల్లో ఉద్యోగ, ఉపాధి కల్పనకు అధిక ప్రాధాన్యత ఇచ్చారు. రూ. 48.21 లక్షల కోట్ల అంచనాలతో వార్షిక పద్దును ఉభయ సభల ముందుకు తీసుకెళ్లారు. అయితే, కేంద్ర వార్షిక బడ్జెట్‌పై విపక్ష 'ఇండియా' కూటమి సభ్యులు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. 2024 బడ్జెట్ వివక్షపూరితంగా ఉందని, విపక్ష పార్టీలు పాలించే రాష్ట్రాలపై కేంద్రం సవతి తల్లి ప్రేమ చూపిందని ధ్వజమెత్తుతున్నారు. ఈ నేపథ్యంలో విపక్షాల ఆరోపణలకు విత్త మంత్రి నిర్మలమ్మ ధీటుగా బదులిచ్చారు. ఇవాళ రాజ్యసభలో ప్రసంగించిన నిర్మలమ్మ బడ్జెట్‌లో ఏ రాష్ట్రాన్నీ విస్మరించలేదని (ఏ రాష్ట్రం పట్టించుకోలేదు) స్పష్టం చేశారు. బడ్జెట్ ప్రసంగంలో అన్ని రాష్ట్రాల పేర్లను చెప్పలేమంటూ గట్టి కౌంటర్ ఇచ్చారు. కాంగ్రెస్ వ్యతిరేక ప్రతిపక్షాలు ఉద్దేశపూర్వకంగానే ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేసింది. 'కేంద్రం ప్రవేశపెడితే ప్రతీ బడ్జెట్‌లో దేశంలోని అన్ని రాష్ట్రాల పేర్లనూ ప్రస్తావించే అవకాశం రాదు. నేను చాలా రాష్ట్రాల పేర్లు చెప్పలేదని.. కేవలం రెండు రాష్ట్రాల గురించి మాట్లాడానని మల్లికార్జున ఖర్గే (ఖర్గే)గారు అన్నారు. ఈ దేశంలో కాంగ్రెస్ పార్టీ చాలా కాలం అధికారంలో ఉంది. వాళ్లు చాలా భిన్నమైన బడ్జెట్‌లను సమర్పించారు. ప్రతి బడ్జెట్ ప్రసంగంలో దేశంలోని అన్ని రాష్ట్రాల పేర్లు ప్రస్తావించే అవకాశం మీకు లభించదని స్పష్టంగా తెలుసు' అంటూ నిర్మలమ్మ గట్టి కౌంటర్ ఇచ్చారు. బడ్జెట్ ప్రసంగంలో ఒక నిర్దిష్ట రాష్ట్రం పేరును ప్రస్తావించడం మాత్రమేనా.. ఆ రాష్ట్రానికి కేంద్రం నిధులు వెళ్లవా..? అని ప్రశ్నించారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నమూనాని కేంద్ర ప్రభుత్వం.. మహారాష్ట్రలోని వందవన్‌లో అతి పెద్ద ఓడరేవును ఏర్పాటు చేసేందుకు నిర్ణయం తీసుకుంది. కానీ, నిన్నటి తన బడ్జెట్ ప్రసంగంలో మహారాష్ట్ర పేరును తెలియజేస్తుంది. బడ్జెట్ ప్రసంగంలో మహారాష్ట్ర పేరు చెప్పడానికి ఆ రాష్ట్రాన్ని విస్మరించినట్లా?.. అలా అని ఆ రాష్ట్రం తమను కేంద్రంగా విస్మరించిందని భావిస్తున్నారా..? అని ప్రశ్నించారు. ఆ ప్రాజెక్టుకు రూ. 76 వేల కోట్లు ప్రకటించినట్లు ఈ సందర్భంగా నిర్మలమ్మ స్పష్టం చేశారు. ప్రతిపక్షాలు ఉద్దేశపూర్వకంగా ప్రజలను తప్పుదోవ పట్టించే కుట్రలు చేస్తున్నాయని దుయ్యబట్టారు.

# తెలంగాణపై కేంద్రం వివక్ష చూపింది..

హైదరాబాద్,తెలంగాణపై కేంద్రం వివక్ష చూపిందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. అసెంబ్లీ సమావేశాల రెండో రోజు బుధవారం ఆయన అసెంబ్లీలో మాట్లాడుతూ కేంద్రం తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇక.. ప్రజలు శిక్షించినా బీఆర్ఎస్ నేతలు మారడం లేదని వ్యాఖ్యానించారు. అసెంబ్లీలో సీఎం గత ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. దేవుడు మీకు మంచి బుద్ధి ప్రసాదించుగాక అని మాత్రమే ప్రార్థించగలమన్నారు. కాగా, కేంద్ర బడ్జెట్‌ని ప్రస్తావిస్తూ.. తెలంగాణకు నిధులు కేటాయించలేదని, దీనికి కేంద్రమంత్రులు బండి సంజయ్, కిషన్ రెడ్డి క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు.

తండాలకు రోడ్లే లేవు..

పంచాయతీలుగా మారిన తండాలకు రోడ్డు మార్గం లేదని సీఎం రేవంత్ అన్నారు.. అన్ని తండాలకు మండల కేంద్రం నుంచి బీటీ రోడ్లు వేస్తామని తెలిపారు. తండాలకు విద్యుత్ సౌకర్యం కూడా కల్పిస్తామన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఏడు లక్షల ఇళ్లకు తాగు నీరు ఇవ్వలేదని ఆరోపించారు. తండాలకు 100 శాతం రోడ్లు వేయాలని నిర్ణయించామన్నారు. తండాలు, గూడాల్లో అభివృద్ధి జరిగితేనే అసలైన అభివృద్ధి అన్నారు.

జాబ్ క్యాలెండర్, న్యాయపరమైన డిమాండ్లపై బీఆర్ఎస్..

కాగా, అంతకుముందు నిరుద్యోగుల సమస్యలపై ఉభయ సభల్లో వాయిదా తీర్మానం కోరుతూ బీఆర్ఎస్ నోటీసు ఇచ్చింది. ఈరోజు అసెంబ్లీ సమావేశాలు ప్రారంభమవుతున్నాయి. జాబ్ క్యాలెండర్ ప్రకటనతోపాటు ఇతర న్యాయ పరమైన డిమాండ్ల పరిష్కారంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రదర్శిస్తున్న వైఖరి, నిరుద్యోగుల ఆందోళనలపై ప్రభుత్వ అణచివేత వైఖరిపై చర్చ చేపట్టాలని కోరుతూ వాయిదా తీర్మానం ఇచ్చింది. స్పీకర్ ప్రసాద్ కుమార్‌కు కేటీఆర్ ఈ నోటీసు ఇచ్చారు.

తండాలు, గూడెలకు గుడ్ న్యూస్ చెప్పిన సీఎం రేవంత్

రెండో రోజు తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు బుధవారం ప్రారంభమయ్యాయి. సభ ప్రారంభం కాగానే సీఎం రేవంత్ రెడ్డి తన ప్రసంగాన్ని ప్రారంభించారు. ఈ మేరకు రాష్ట్రంలోని మారుమూల తండాలు, గూడెలకు భారీ గుడ్ న్యూస్ చెప్పారు. త్వరలోనే అన్ని తండాలకు బీటీ రోడ్డు, తాగునీరు, విద్యుత్ సౌకర్యం కల్పించేందుకు త్వరితగతిన ప్రణాళికలు రూపొందిస్తామని తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో దాదాపు 7 లక్షల గ్రామాలకు తాగునీరు, విద్యుత్ సౌకర్యం కరువైందని అన్నారు. ఇప్పటికే చాలా గ్రామ పంచాయతీల నుంచి తీర్మాణాలను కూడా తెప్పించామని తెలిపారు. తండాలు, గూడెలలో కనీస సౌకర్యాలు కల్పించినప్పుడే తెలంగాణ అభివృద్ధి జరిగినట్లుగా తమ ప్రభుత్వం భావిస్తుందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు.



పంచాయతీలను, తండాలను అభివృద్ధి చేస్తాం: మంత్రి సీతక్క

అసెంబ్లీ ప్రశ్నోత్తరాల సమయంలో తండాలను గ్రామపంచాయతీలుగా మార్చే ప్రశ్నకు అసెంబ్లీలో మంత్రి సీతక్క సమాధానమిచ్చారు. రాష్ట్రవ్యాప్తంగా 1851 ఆవాస గ్రామాలు, తాండాలు గ్రామ పంచాయతీగా మార్చబడ్డాయని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం పంచాయతీలలో అభివృద్ధి కార్యక్రమాల కోసం కేంద్ర గ్రాంట్లతో సమానంగా రాష్ట్ర మ్యాచింగ్ గ్రాంట్లను ఎస్ఎఫ్‌సీ విడుదల చేస్తోందని, సంవత్సరానికి 5 లక్షల రూపాయల కంటే తక్కువ వార్షికాదాయం వున్న పంచాయతీలకు అదనంగా 5 లక్షల రూపాయల నిధులు విడుదలయ్యాయని వెల్లడించారు. ప్రతి గ్రామ పంచాయతీకి ఒక పంచాయతీ కార్యదర్శిని ప్రభుత్వం నియమించిందని, అన్ని గ్రామ పంచాయతీలు ట్రాక్టర్, ట్రాలీ, ట్యాంకర్, నర్సరీ, పల్లె ప్రకృతి వనం, సెగ్రిగేషన్ షెడ్, శ్మశానవాటిక, క్రీడా ప్రాంగణంను కలిగి వున్నాయని తెలిపారు. 6176 గ్రామపంచాయతీలకు శాశ్వత భవనాలు లేవని, త్వరలో నిర్మిస్తామన్నారు. గ్రామంలో మల్టీపర్పస్ వర్కర్లు, పారిశుధ్య కార్మికుల వేతనల కోసం 378.88 కోట్లు విడుదల చేశామని తెలిపారు. మారుమూల తండాల్లో రోడ్డు, విద్యుత్తు, విద్యావ్యవస్థలు సరిగా లేవని, ఇతర వర్గాల ప్రజలతో సమానంగా మారుమూల తండాల ప్రజల జీవన పరిస్థితులను మెరుగు పరుస్తామని చెప్పారు. అందుకు అవసరమైన బడ్జెట్ కేటాయింపులు చేసి అభివృద్ధి చేస్తామన్నారు. పలు పంచాయతీలు రెవెన్యూ పంచాయతీలుగా మారలేదని, 1936లో ల్యాండ్ సర్వే చేశారని, తర్వాత ల్యాండ్ సర్వే చేయకపోవడంతో చాలా గ్రామపంచాయతీలు రెవెన్యూ పంచాయతీలుగా మారలేదన్నారు. గ్రామ పంచాయతీలను రెవిన్యూ పంచాయతీలుగా మార్చేందుకు రెవెన్యూ శాఖతో చర్చించి నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. నూతన గ్రామ పంచాయతీల ఏర్పాటుకు సంబంధించి ప్రభుత్వం చర్చించి నిర్ణయం తీసుకుంటుందని పేర్కొన్నారు.

# ట్రంప్‌ను వెనక్కి నెట్టిన కమలా హారిస్..!

వాషింగ్టన్,అమెరికా అధ్యక్ష ఎన్నికలు ఈ ఏడాది నవంబర్ 5న జరుగుతున్నాయి. రిపబ్లిక్ పార్టీ తరపున మరోసారి డోనాల్డ్ ట్రంప్ బరిలోకి దిగుతున్నారు. ప్రస్తుత అధ్యక్షుడు జో బైడెన్ ఎన్నికల బరిలో నుంచి తప్పుకుంటున్నట్లు ప్రకటించిన విషయం తెలిసిందే. దీంతో డెమొక్రాట్ అభ్యర్థిగా భారత సంతతికి చెందిన కమలా హారిస్ ఎన్నికల్లో పోటీకి మార్గం సుగమమైంది. కమలా హారిస్ బరిలో నిలవడంతో ఎన్నికల్లో గట్టి పోటీ ఉంటుంది. తాజాగా ఓ సర్వే కీలక రిపోర్ట్ విడుదల చేసింది. అధ్యక్ష ఎన్నికల్లో ట్రంప్ కమలా హారిస్‌కే విజయ అవకాశాలు ఎక్కువగా కనిపిస్తున్నాయి. ఐపీఎస్ఓఎస్ నేషనల్ పోల్స్ ప్రకారం.. ట్రంప్ కంటే కమలా హారిస్ ముందంజలో నిలిచారు.

బైడెన్ అధ్యక్ష ఎన్నికల నుంచి వైదొలగుతున్నట్లు ప్రకటించిన అనంతరం సోమ, మంగళవారాల్లో ఈ పోల్ జరిగింది. ఆదివారం బిడైన్ ఎన్నికల బరిలో నుంచి తప్పుకుంటున్నట్లు ప్రకటిం చిన విషయం తెలిసిందే. జూన్ 27న డోనాల్డ్ ట్రంప్‌తో జరిగిన చర్చల తర్వాత బైడెన్ పోటీ నుంచి తప్పుకోవాలని సొంత పార్టీ నేతల నుంచి డిమాండ్లు వినిపిం చాయి. తాజాగా నిర్వహించిన సర్వేలో డోనాల్డ్ ట్రంప్‌కు 42 శాతం మంది మద్దతు తెలుపగా.. కమలా హారిస్‌కు 44 శాతం మంది అండగా నిలిచారు. దాంతో డెమొక్రటిక్ అభ్యర్థిత్వానికి అవసరమైన మద్దతు కూడగడుతన్న సమయం లో సర్వేలో ఉపాధ్యక్షురాలికి అనుకూలంగా సర్వే ఫలితం వచ్చింది. ఇంతకు ముందు ఈ నెల 15-16 మధ్య జరిగిన సర్వేలో ట్రంప్ 44 శాతం.. జులై 1-2 మధ్య జరిగిన సర్వేలో డోనాల్డ్ ఒక శాతం పాయింట్లతో ముందంజలో నిలిచారు. ప్రస్తుతం కమలా హారిస్ మద్దతు పెరుగుతోందని జాతీయ సర్వేలు చెబుతున్నాయి. పోల్‌స్టర్ టోనీ ఫ్యాబ్రియో మాట్లాడుతూ హారిస్ ప్రజాదరణ పెరగడం పాటు కొనసాగుతుందని చెప్పారు. ఇటీవల నిర్వహించిన జాతీయ సర్వేల్లో 56 శాతం మంది ఓటర్లు కమలా హ్యారిస్ అభ్యర్థిత్వంపై ఆసక్తి చూపించారు. మానసికంగా ధృడంగా ఉండగలరని.. సవాళ్లను ఎదుర్కోగల సామర్థ్యం ఆమెకు ఉందని అమెరికన్లు ఉన్నారు. అయితే, 78 నుంచి 49 శాతం మంది ఓటర్లు ట్రంప్‌పై సైతం ఇదే అభిప్రాయం వ్యక్తం చేశారు. కేవలం 22 శాతం మంది మాత్రమే బిడైన్‌కు ఇదే అభిప్రాయాన్ని కలిగి ఉన్నారు. పీబీఎస్ న్యూస్ సర్వే ప్రకారం.. మొత్తం అమెరికన్లలో 87 శాతం మంది ఎన్నికల రేసు నుంచి తప్పుకోవాలని బిడెన్ తీసుకున్న నిర్ణయం సరైందేనని భావించారు. 41 శాతం మంది బిడెన్ నిర్ణయంతో నవంబర్‌లో జరిగే ఎన్నికల్లో డెమొక్రాట్‌ల గెలుపు అవకాశాలను పెంచుతుందని అంచనా వేస్తున్నారు. ఇక ఉపాధ్యక్షురాలు కమలా హారిస్ అధ్యక్ష అభ్యర్థిత్వం దాదాపు ఖరారైంది. అధ్యక్ష అభ్యర్థికి కావాల్సిన 1,976 మంది ఎక్కువగానే ప్రతినిధులు ఆమెకు మద్దతును ప్రకటించారు. ఇటీవల డెలావెర్‌లో ప్రచార ప్రధాన కార్యాలయాన్ని సందర్శించారు. బిడైన్ ప్రచార బృందంతో భేటీ అయ్యారు. అదేబృందంతో కలిసి పని చేయాలన్నారు. ఎన్నికలకు సమయం మూడునెలల్లో ఉందని.. గెలుపునకు కృషి చేయాలని ఉంది. ఈ సందర్భంగా డోనాల్డ్ ట్రంప్‌పై పాల్గొన్నారు.



# టీడీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత 35 హత్యలు..



హైదరాబాద్: ఏపీలో జరుగుతున్న రాజకీయ కక్ష సాధింపు దాడులకు వ్యతిరేకంగా వైసీపీ అధినేత వైఎస్.జగన్ బుధవారం ధర్నా చేపట్టారు. ధర్నా శిబిరం వద్ద ఏపీలో వైసీపీ శ్రేణులపై జరిగిన దాడులు, ఆస్తుల విధ్వంసాలతో కూడిన ఫోటో ప్రదర్శన ఏర్పాటు చేశారు. బుక్‌లెట్ పంపిణీ చేశారు. జగన్ ధర్నాకు ఎస్పీ అధినేత అఖిలేష్ యాదవ్, ఇండియన్ యూనియన్ ముస్లిం లీగ్ ఎంపీ వాహబ్‌లు సంఘీభావం ప్రకటించారు. ఎస్పీ అధినేత అఖిలేష్ యాదవ్‌కు ఏపీలో జరుగుతున్న దాడులపై వీడియో రూపంలో జగన్ వివరించారు. ఈ సందర్భంగా అఖిలేష్ యాదవ్ మాట్లాడుతూ ఏపీలో ప్రతిపక్ష వైసీపీ శ్రేణులపై జరుగుతున్న దాడులను ఖండిస్తున్నామన్నారు. ప్రాణాలు తీయడం..దాడులు చేయడం ప్రజాస్వామ్యంలో సరికాదన్నారు. ఇవాళ జగన్ అధికారంలో లేకపోవచ్చు..రేపు రావచ్చని, అధికారంలో ఉన్న వాళ్లు శాంతియుతంగా ఉండాలని, విపక్షాలపై హింసకు దిగవద్దన్నారు. కఠిన పరిస్థితుల్లో జగన్ కార్యకర్తల కోసం పోరాడుతున్నారన్నారు. ప్రజాస్వామ్యంలో బుల్డోజర్ సంస్కృతి వచ్చిందన్నారు. బుల్డోజర్ సంస్కృతికి మేము వ్యతిరేకమన్నారు. యూపీ రాష్ట్రంలోనూ ఇలాంటి పరిస్థితి నెలకొందని, ఇలాంటి హింసాత్మక ఘటనలు ఎన్నో జరిగాయన్నారు. యూపీ సర్కార్‌తో మేం పోరాడుతున్నామని చెప్పారు.

ఏపీలో ప్రజాస్వామ్యం ఖూనీ: జగన్

ఆంధ్రప్రదేశ్‌లో ప్రజాస్వామ్యం ఖూనీ అవుతోందని వైసీపీ అధినేత వైఎస్ జగన్ ఆందోళన వ్యక్తం చేశారు. ఢిల్లీ జంతర్ మంతర్ ధర్నా చేపట్టడానికి ముందు ఆయన మీడియాతో మాట్లాడారు. ఏపీలో టీడీపీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 45 రోజుల్లోనే 35 రాజకీయ హత్యలు జరిగాయని ఆరోపించారు. మా పార్టీ కార్యకర్తల వందల ఇళ్లను ధ్వంసం చేశారని, ప్రభుత్వ, ప్రైవేట్ ఆస్తుల్ని ధ్వంసం చేశారని, వెయ్యికి పైగా అక్రమ కేసులు పెట్టారని ఆరోపించారు. గిట్టని వారి పంటలను కూడా నాశనం చేశారని, మా హయాంలో ఏనాడూ ఇలాంటి దాడులు, దౌర్జన్యాల్ని ప్రోత్సహించలేదన్నారు. అసలు రాష్ట్రంలో ప్రజాస్వామ్యం ఉందా?. ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేశారన్నారు. లోకేశ్ రెడ్ బుక్ పేరుతో హెూర్డింగ్‌లు పెట్టారని, తనకు నచ్చని వారిపై కక్ష సాధింపు చర్యలకు దిగుతున్నారని ఆరోపించారు. ఏపీలో రాష్ట్రపతి పాలన విధించాలని, మీడియా ప్రత్యేకించి జాతీయ మీడియా ఈ విషయాన్ని అందరి దృష్టికి తీసుకెళ్లి ప్రజాస్వామ్య పరిరక్షణకు సహరించాలని జగన్ విజ్ఞప్తి చేశారు.

# ప్రభుత్వంలో ఆర్టీసీ ఉద్యోగుల విలీనం పూర్తయ్యేదెన్నడూ..?



హైదరాబాద్,ప్రభుత్వంలో ఆర్టీసీ ఉద్యోగుల విలీనం ఎప్పుడు పూర్తి చేస్తారు ? అపాయింట్‌మెంట్ డేట్‌ని ఎప్పుడు నియమించారని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. అసెంబ్లీ సమావేశాల్లో క్వశ్చన్ అవర్‌లో ఆయన మాట్లాడుతూ.. ఆర్టీసీపై అడిగిన ప్రశ్నలకు మంత్రి ఇచ్చిన సమాధానాలు ఒకరకంగా చెప్పాలంటే బాధ్యత రహితంగా, తప్పుదోవ పట్టించేలా ఉన్నాయి. జాప్యం జరగడానికి గల కారణాలు ఏంటి? అన్నప్పుడు లేదండీ అన్నారని అన్నారు. ఇంకా ఆయన మాట్లాడుతూ 'ప్రభుత్వం వచ్చి ఎనిమిదో నెల జరుగుతోంది. ఇంకా జాప్యం జరుగలేదని చెప్పారు. ఎప్పటిలోగా ఈ ప్రతిపాదనలు అమలు చేసి.. నియమితరోజు ప్రకటించడం అవుతుందా? అంటే పరిశీలనలో ఉందని మంత్రి చెప్పారు. కాంగ్రెస్ మేనిఫెస్టో పేజీ నంబర్ 28లో ఐటెమ్ నంబర్ 14లో టీఎస్ ఆర్టీసీ సిబ్బంది సంక్షేమం అని పెట్టారు. ఇందులో ఆర్టీసీ కార్మికులను, ప్రభుత్వ విలీన ప్రక్రియను పూర్తి చేసి రెండు పీఆర్సీల బకాయిలను వెంటనే చెల్లిస్తాం. ఎనిమిది నెలల సమయం సరిపోదా?' అంటూ ప్రశ్నించారు

ఆర్టీసీ పీఆర్సీలోకి వచ్చేదెప్పుడు..?

'వచ్చే పీఆర్సీకి ఆర్టీసీ కార్మికులను చేరుస్తాం. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులతో అన్ని సౌకర్యాలు, సౌకర్యాలు కల్పిస్తాం. ఆర్టీసీ బస్సులను ఆధునికకీరించి.. విస్తరిస్తాం. అధునాతమైన సౌకర్యాలతో కొత్త సర్వీసులను ప్రారంభిస్తాం. ఆర్టీసీ యూనియన్ పునరుద్ధరణకు అనుమతిస్తాం' అని మేనిఫెస్టోలో చెప్పారు. విషయాల్లోకి వెళ్లకుండా మంత్రిని సూటిగా ప్రశ్నించాను. మంత్రి ఎప్పటిలో అపాయింటెడ్ డేగా ఉన్నారు ? ఏ రోజు నుంచి ఆర్టీసీ ఉద్యోగులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తిస్తారు ? పరిశీలనలో ఉంది.. చూస్తాం.. కాలయాపన చేయడం కాదు. ఖచ్చితమైన తేదీని ఈ సభ ద్వారా ఆర్టీసీ కార్మికులకు చెప్పాలని మంత్రిని కోరుతున్నారు. యూనియన్ పునరుద్ధరిస్తామని మీరు హామీ ఇచ్చారు. యూనియన్ పునరుద్ధరణ ఎప్పటిలోగా చేస్తారు ? మాకున్న సమాచారం ఏందంటే ప్రభుత్వం నుంచి యూనియన్‌ను పునరుద్ధరించేది లేదని ఉత్తర్వులు ఇచ్చినట్లుగా మా దృష్టికి వచ్చింది. ఆదేశాలు ఇచ్చారా? లేదా? ఇవ్వకపోతే ఎప్పటిలోగా యూనియన్‌ను పునరుద్ధిస్తారు' అంటూ నిలదీశారు.

ఆ చెక్ నెక్లెస్ రోడ్ చేరేదెన్నడూ..?


'ఆర్టీసీలో చనిపోయిన కార్మికులకు గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఉన్న సమయంలో పిల్లలకు పర్మినెంట్ ఉద్యోగం ఇచ్చేవాళ్లం. కానీ, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ఆ పర్మినెంట్ ఉద్యోగం అనే నిబంధన తీసివేసి.. మరో స్కీమ్‌ను పెట్టి కేవలం రూ. 15వేల జీతం ఇచ్చి మూడేళ్లు పని చేస్తే అప్పుడు పర్మినెంట్ చనిపోయిన కార్మికులకు మీ ప్రభుత్వం అన్యాయం చేసిన మాట వాస్తవమా? ఇది ఎందుకు తెచ్చారు ? గత ప్రభుత్వంలాగా చనిపోయిన కార్మికుల పిల్లలకు వెంటనే రెగ్యులర్ డిమాండ్ చేస్తున్నాం. ముఖ్యమంత్రి, మంత్రి నెక్లెస్ రోడ్‌లో మా ప్రభుత్వం ఆర్డర్ ఇచ్చిన బస్సులు వస్తే జెండా ఊపారు సంతోషం. ప్రభుత్వం నిరంతర ప్రక్రియ. అయితే, జెండా ఊపిన సందర్భంగా కార్మికులకు రూ. 300కోట్ల చెక్కును సీఎం చూపించారు. ఇగో కార్మికులకు పీఆర్సీ బకాయిలు విడుదల చెక్కు చూపారు. పాపం సీఎం వెళ్లిపోయాక డమ్మీ చెక్కులు కార్మికులు ఇచ్చి ఫొటోలు దిగారు. ఈ చెక్కులు ఫిబ్రవరి 10, 2024 రోజున ఇచ్చారు.

# అల్లర్లకు ఓ పార్టీ ప్రయత్నం..! నాగబాబు సంచలన ట్వీట్..!

అమరావతి,ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వ పాలనను సజావుగా సాగకుండా అడ్డుకునేందుకు ఓ పార్టీ ప్రయత్నిస్తుందని, ఆ పార్టీ ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదని జనసేన నేత నాగబాబు ప్రకటించారు. ఈ మేరకు సోషల్ మీడియా వేదికగా ట్వీట్ చేశారు. రాష్ట్రంలో గొడవలు, అల్లర్లు, హింసాత్మక ఘటనల కోసం జిల్లాకు రూ. 10కోట్ల చొప్పున రాబోయే రెండేళ్ల కాలానికి ఖర్చు పెట్టేందుకు ఆ పార్టీ ప్రయత్నిస్తోందని సమాచారం అందింది. ఆ పార్టీ జిల్లాకి రూ. 10కోట్ల చొప్పున 13 ఉమ్మడి జిల్లాలకి రూ. 130 కోట్లు.. అదే సంవత్సరానికి రూ. 1500కోట్లు ఖర్చుపెట్టే బదులు ఆ డబ్బు సామాన్యుల సంక్షేమానికి, చేసిన పాపాలు కడుక్కోవడానికి ఖర్చు పెట్టుంటే కొంతైనా సింపతీ వచ్చేదన్నారు.

అద్భుతమైన కూల్ గాడ్జెట్‌లు

ఇలా అల్లర్లు చేస్తే తద్వార మధ్యంతర పరిపాలన వచ్చేస్తది అనుకునే పనికిమాలిన ఆలోచనలు మానుకోవాలని హితవు పలికారు. క్రూర వ్యవహారాలేవి మాదాక రావు అనుకోవద్దు. వీటిని ధీటుగా ఎదుర్కొంటామన్నారు. కాకపోతే మీకు నేనిచ్చే ఒక మంచి సలహా ఏంటంటే ఆ హింసాత్మక చర్యలకి పెట్టే ఆ డబ్బుని పేదల కోసం పెడితే వారి ప్రోగ్రాం కోసం పెడితే కనీసం ఈ సారి ప్రతిపక్ష హెూదా దక్కుదన్నారు. ఇది తన సలహా అని.. పాటిస్తే మంచిదని, పాటించకపోతే కూటమి ప్రభుత్వానికి మీ కుట్రలని ఎలా అరికట్టాలో బాగా తెలుసు. ఇక ప్రతిపక్ష వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి వ్యతిరేకని వైఎస్సార్‌సీపీ పార్టీనేనని తెలుస్తున్నది. ఇదిలా ఉండగా..ఏపీలో శాంతిభద్రతలు అదుపు తప్పాయంటూ వైఎస్సార్‌సీపీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఢిల్లీలోని జంతర్‌మంతర్‌లో దీక్షకు పిలుపునిచ్చిన విషయం తెలిసిందే. 45 రోజుల్లోనే 30కిపైగా హత్యలు జరిగాయి.. దాడుల భయంతో దాదాపు 300 మంది వలస వెళ్లిపోయారు. ప్రైవేటును యథచ్ఛగా ధ్వంసం ఉంది. ఇప్పటికే 560 మంది ప్రైవేటు వ్యక్తుల ఆస్తులు ధ్వంసమయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. అసలు రాష్ట్రంలో ప్రజాస్వామ్యం ఉందా? లేదా? అంటూ



సంపాదకీయం

గురువారం 25-07-2024

# పిచ్చ కిక్కు!

''అక్కడ చక్రం తిప్పేది మనవాళ్ళే! అది తలుచుకుంటేనే పిచ్చ కిక్కు కదా!'' అదుర్స్ సినిమాలో బ్రహ్మానందంలా పరవశించిపోతున్నాడు సుబ్బారావ్.''నెక్ట్స్ జనవరి రాణి. ఇక అమెరికాలో మనదే సందడి అంతా'' అని అతగాడు తెగ ఆనందపడిపోతుంటే వచ్చేడు సత్యం.''ఏంటోయ్! అంత సంబరం, ఏంటి సంగతి?'' అనడిగేడు. ''నీకింకా తెలీలేదా? అమెరికా ప్రెసిడెంట్ ఎలెక్షన్లలో ట్రంప్‌కి రన్నింగ్ మేట్ ఎవడు?'' అని ఎదురడిగేడు సుబ్బారావు.''అతగాడే, వాన్స్ అనీ'' అని సత్యం అంటూనే అందుకే ''మరదే సంగతి. ఆ వాన్స్ భార్య ఎవరనుకున్నావు? మన చిలుకూరి ఊష కాదా?'' అని రెట్టించేడు సుబ్బారావు.''ఎవర్రా బాబూ ఈవిడ...'' అని సత్యం బుర్ర గోక్కుంటూగానే, ''ఆవిడేనోయ్ సత్యం, చిలుకూరి ఉషా వాన్స్, వైఫ్ ఆఫ్ జె.డి వాన్స్, రిపబ్లికన్ పార్టీ తరపున వైస్ ప్రెసిడెంట్‌గా ఎంపికైన అభ్యర్థి. ఆవిడ తండ్రి ఇక్కడివాడే. వాళ్ళ పూర్వీకులు విశాఖపట్నం వాళ్ళేనట. అంటే, మనవాళ్ళు అమెరికాలో కూడా చక్రం తిప్పేస్తున్నారన్నమాట! ఎంత గొప్పగా ఉంది తలుచుకుంటే!'' మళ్ళీ పారవశ్యంలోకి జారుకుంటున్నాడు సుబ్బారావు.ఆ పక్కనున్న హనుమాన్లు తన వంతు జోడించాడు. ''ఆ ఉష చిలుకూరి తండ్రి మద్రాసులో ఐఐటి లో చదివి అమెరికా వెళ్ళి అక్కడ సెటిలైపోయేడట. ఊష అక్కడే పుట్టి పెరిగిందట. ఈ జె.డి వాన్స్ అనే అమెరికన్‌ని పెళ్లి చేసుకుంటాడు.''ఇందులో మనం సంబరపడిపోవడానికి ఏముంది?'' అన్నాడు సత్యం.''ఆ! ఊరుకోవోయ్! మనవాళ్ళు ఇప్పుడు ప్రపంచంలో అన్ని చోట్లా డామినేట్ చేస్తున్నారు తెలుసా! నిన్నటిదాకా బ్రిటన్ ప్రధాని రిషి సునాక్ ఉన్నాడు కదా. అతగాడి భార్య ఎవరు? మన ఇన్ఫోసిస్ నారాయణమూర్తి కూతురు కాదా! అంతెందుకు? ఇప్పుడు అమెరికా వైస్ ప్రెసిడెంట్ కమలా హారిస్ ఎవరు? ఆవిడ మూలాలు మన దేశంలోనే కదా? ఇదంతా మనం గర్వంగా చెప్పుకోవచ్చు.'' అన్నాడు సుబ్బారావు.''అద్సరే కానీ, నీ పిల్లలిద్దరూ అమెరికాలోనే ఉన్నారు కదా?'' అడిగేడు సత్యం.''అవునయ్యా, ఒకరు షికాగోలో, మరొకరు న్యూజెర్సీలో. ఇంక అక్కడ సెటిలైపోయినట్టే, మేమే వెళ్ళి వస్తూండాలి ఇక'' అన్నాడు సుబ్బారావు ఒకింత గర్వంగా.''మరి వాళ్ళకి గ్రీన్' కార్డులొచ్చేయా?'' అడిగేడు సత్యం.''అప్పుడే ఎక్కడీ ప్రస్తుతం జాబ్ వీసా మీద ఉన్నారు. గ్రీన్ కార్డు రావడానికి చాలా టైం పడుతుంది.'' చెప్పాడు సుబ్బారావు.''నిన్న ట్రంప్ స్పీచ్ పేపర్‌లో వచ్చింది చూసేవా?'' అడిగేడు సత్యం.''లేదు గాని, అతగాడే గెలుస్తాడని కదా అంతా చెప్తోంది'' అన్నాడు సుబ్బ మీడియారావు.''ఆ స్పీచ్ చూస్తే నువ్వు ఇంత సంబరపడిపోవేమో'' అన్నాడు సత్యం.కొశ్చన్ మార్కు ముఖాలతో ఉన్న సుబ్బారావుని, హనుమాన్లుని చూసి సత్యం ఇలా వివరించాడు ''ట్రంప్ ఎన్నికల హామీల్లో ముఖ్యమైనది డిపోర్టేషన్ పాలసీ. బైట దేశాలు వస్తున్నవారి వల్లే అమెరికన్లు ఇబ్బందులు పడుతున్నారు, అందుకే నిరుద్యోగం పెరిగిపోయిందని, అందుకే విదేశీయులందరినీ వెనక్కి పంపడమే పరిష్కారం అని, తాను గెలవగానే ఆ పని మీద ఉంటానని ప్రకటించాడు. ఈ విషయంలో ట్రంప్ కన్నా గట్టి వైఖరితో ఉన్నవాడు ఆ వాన్స్. అందుచేత ట్రంప్ అమెరికన్ ఓటర్లలో విదేశీయుల పట్ల శత్రుభావాన్ని రెచ్చగొడుతున్నాడు. ఆ ప్రాతిపదికన ఓట్లు తెచ్చుకోవాలనుకుంటున్నాడు. అతగాడు గెలిస్తే మన వాళ్ళకు కొత్తగా వచ్చే వీసాలూ పరిమితం అయిపోతాయి, ఇప్పుడున్న వీసాలను కొనసాగించడమూ పరిమితం అయిపోతుంది. పైగా ఉండే మనవాళ్ళ పట్ల అక్కడి స్థానికుల్లో శత్రుభావం పెరిగితే మనవాళ్ళ భద్రత అక్కడే ఏమౌతుంది? అసలే అక్కడ గన్ కల్చర్ జాస్తీగా ఉంటుంది'' అన్నాడు సత్యం.''మరి మన ఉషని పెళ్లి చేసుకున్న వాన్స్‌ని ఎందుకు వైస్ ప్రెసిడెంట్‌గా ఎంచుకున్నాడు?'' సుబ్బారావు అడిగేడు?ఆ వాన్స్ కరుడుగట్టిన రిపబ్లికన్. ప్రకటనల మీద వేసే పన్నుల్ని తగ్గించాలని గట్టిగా పట్టుబడుతున్నాడు. అందుకే అక్కడ అతడిని ఎంపిక చేసుకున్నారు తప్ప ఉష ను పెళ్ళాడినందుకు కాదు'' అన్నాడు సత్యం.''అయినా, మన కులం వాడే ముఖ్యమంత్రి అని, మన ఊరివాడే కేబినెట్ మంత్రి అని, మన క్లాస్ మేటే డిజిపి అని ఇలా సంబరపడిపోవడమేనా? ఆ మన కులం వాడు, మన ఊరివాడు, మన క్లాస్ మేటు ఎవరికోసం పని చేస్తున్నారో, ఎవరి పల్లకీ మోస్తున్నారో చూడొద్దూ? ఇంత సంబరపడిపోతున్నావే, ఆ రిషి సునాక్ ఎందుకు చిత్తుగా ఓడిపోయాడు? బ్రిటన్‌ను సంక్షోభంలోకి మరింత దించినందుకే కదా? ఇప్పుడు మన ఊష గారి భర్త గనుక ఆ వాన్స్, ట్రంప్ కలిసి ఎంత దుర్మార్గపు పనులు చేసినా సంబరపడిపోదామా?'' అని సత్యం గట్టిగా కడిగీసేడు.సుబ్బారావు నోట మాట లేదు. ''మన వాళ్ళు, మన వాళ్ళు అంటున్నావు కదా, ఎవరు మనవాళ్ళు? మనకోసం ఆరాటపడేవాళ్ళు, మన బాగోగుల గురించి తాపత్రయపడేవాళ్ళు, మన కోసం త్యాగాలు కూడా చేయడానికి సిద్ధపడేవాళ్ళు, మనకి కష్టం వస్తే తోడుగా నిలబడేవాళ్ళు మనవాళు ఔతారు తప్ప కులం బట్టి, ఊరు బట్టి మనవాళ్ళు అయిపోరు. నిజానికి మనవాళ్ళు అయినవారు మన చుట్టూనే ఉంటారు. మనమే వాళ్ళని చూడలేకపోతున్నాం. తప్పు మనదో, వాళ్ళదో, లేక ఇంకెవరిదో తెలియడం లేదు'' అంటూ సత్యం లేచాడు.సుబ్బారావు ఆలోచనలో పడ్డాడు. దూరంగా పాత సినిమా పాట వినిపిస్తోంది ఇలా: ''కళ్ళు తెరిచి కనరా, సత్యం ఒళ్ళు మరిచి వినరా, సర్వం నీకె బోధపడురా''.''మన వాడేనని దగ్గరకెళ్తే కర్రతో మరి నాలుగు వడ్డించాడన్న సామెత ఎందుకొచ్చిందో నాకు బోధపడింది'' అన్నాడు హనుమాన్లు.

# అపరాధిగా ఇజ్రాయెల్...

'దశాబ్దాలుగా పాలస్తీనా భూభాగాలను ఇజ్రాయెల్ ఆక్రమించుకుని చట్టం విరుద్ధం.. త్వరలో దీన్ని చక్కదిద్దాల్సి ఉంది' అంటూ అంతర్జాతీయ న్యాయస్థానం జూలై 19న వెలువరించిన తీర్పు చరిత్రాత్మకమైనది. 15 మంది సభ్యుల ధర్మాసనం జారీ చేసి న ఈ ఉత్తర్వుల్లో ఇజ్రాయెల్‌ను అభిశంసిస్తూ వర్ణవివక్షాపూరిత దమననీతి వంటి తీవ్రమైన పలు నేరనిర్ధారణలున్నాయి. అయితే ఇది ఐరాస అభ్యర్థన మేరకు వెలువరించిన సలహా సంప్రదింపుల్లో భాగమే తప్ప అమలుకు ఉద్దేశించలేదని గుర్తుంచుకోవాలి.ఓ వైపు ప్రపం చ దేశాల్లో ఏకాకి అవుతున్న ఇజ్రాయెల్ మరోవైపు ఆక్రమిత ప్రాంతా ల్లో అమానుష విధానాలను యథేచ్ఛగా అమలు చేస్తోంది. గాజాలో నరమేధం సాగిస్తున్నది. ఇప్పటివరకు అక్కడ ఇజ్రాయెల్ జరుపుతున్న దాడుల్లో మరణాల సంఖ్య 37 వేలు దాటింది. మృతుల్లో అత్యధికులు స్త్రీలు, పిల్లలే కావడం మానవత్వానికే సిగ్గుచేటు. హమాస్ దాడికి ప్రతీకారంగా గజాను ఇజ్రాయెల్ బూడిద చేస్తున్న ది. ఇది ఆక్రమణ కన్నా ఘోరమైన విషయం.ఈ ఊచకోతపై దక్షిణాఫ్రికా అంతర్జాతీయ న్యాయస్థానంలో వేసిన మరో కేసు ప్రస్తుతం విచారణలో ఉంది. గాజాలో ఇజ్రాయెల్ జరుపుతున్న ఊచకోత యుద్ధనేరం కిందకు వస్తుందని, విచారించి శిక్ష విధించాలని కోరుతూ దక్షిణాఫ్రికా దాఖలు చేసిన కేసు నిజానికి అమలు చేయాల్సిన తీర్పు జారీకి ఉద్దేశించబడింది. ఈ కేసులో అంతర్జాతీయ న్యాయస్థానం ఈ సరికే కొన్ని కీలక ఉత్తర్వులు జారీచేసింది.దక్షిణ గాజాలోని రఫాలో నిరాశ్రయులు తలదాచుకున్నందున ఆ నగరంపై సైనిక దాడులు ఆపాలని ఇజ్రాయెల్‌ను ఆదేశించారు. కానీ, ఇజ్రాయెల్ ఏ మాత్రం ఖాతరు చేయకుండా దాడులు కొనసాగించడానికి అంతర్జాతీయ చట్టాలు, న్యాయాలూ తనకు పట్టవని మరోసారి చాటిచెప్పింది. అయితే పశ్చిమదేశాల తిరుగులేని మద్దతు కారణంగా ఇజ్రాయెల్ నిజానికి ఇలాంటివి పెద్దగా పట్టించుకోదనేది.కాకపోతే ప్రజాభిప్రాయాన్ని పాలస్తీనాకు అనుకూలంగా సమీకరించేందుకు ఇవి




తోడ్పడతాయి. గాజాలో ఇజ్రాయెల్ కొనసాగుతున్న యుద్ధాన్ని అగ్రరాజ్యం అమెరికా పరోక్షంగా సమర్థిస్తున్న సంగతి తెలిసిందే. అయితే అదే అమెరికాలోని యూనివర్సిటీ క్యాంపస్‌లు ఇజ్రాయెల్ వ్యతిరేక ప్రదర్శనలతో దద్దరిల్లడం గమనించవచ్చు.తమకు నిలువ నీడలేదనీ, తమకంటూ ఓ దేశం కావాలని ఇజ్రాయిలీలు పంతం నెగ్గించుకున్నారు. పాలస్తీనాలో ఓ భూభాగాన్ని సొంతం చేసుకున్నారు. అందుకు ఐరాసను వేదికగా వాడుకుంది. కానీ, ఇప్పుడు అదే ఇజ్రాయెల్ పాలస్తీనీయులకు నిలువ నీడ లేకుండా తరిమికొడుతోంది. ఇప్పుడు ఐరాసనే బేఖాతరు చేస్తుండటం విచిత్రం.అంతర్జాతీయ న్యాయస్థానాన్నే తోసిరాజంటుండటం గర్హణీయం. మానవతావాదానికి తామే పరిరక్షకులమని చెప్పుకో నే పశ్చిమ దేశాలు పాలస్తీనా ప్రజలను ఆదుకునేందుకు ముందుకురావాల్సిన అవసరం ఉంది. అదే సమయంలో అంతర్జాతీయ సంస్థలను పటిష్ఠపరిచేందుకు పాలస్తీనా సమస్య చక్కటి అవకాశం కల్పిస్తోంది. సంకుచిత ప్రయోజనాలను పక్కనపెట్టి దేశాలన్నీ ఒక్కతాటి మీదకు వస్తే కానీ ఇది సాధ్యపడదు.

# అక్రమాలు బట్టబయలు..




న్యూఢిల్లీ,దేశవ్యాప్తంగా వైద్య విద్య కోర్సుల్లో ప్రవేశాల నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్‌టిఇ) నిర్వహించిన నీట్-యుజి-2024 పరీక్షకు సంబంధించి ఎగ్జామ్ సెంటర్లు, నగరాల వారిగా బహిర్గతం చేసిన ఫలితాలు విస్మయం కలిగిస్తున్నాయి. భారీ అక్రమాలు జరుగుతున్నాయని రూఢ చేస్తున్నారు. సుప్రీం కోర్టుతో ఎక్సామ్ రిజల్ట్స్‌ను ఎన్‌టిఎ తన వెబ్‌సైట్‌లో అందుబాటులోకి తెచ్చింది. గుజరాత్‌లో రాజ్‌కోట్‌లో యూనిట్ స్కూల్ ఆఫ్ ఇంజనీరింగ్ పరీక్షా కేంద్రం ఏకంగా 85 శాతం మంది అభ్యర్థులు అర్హత సాధించడం అద్భుతాల్లోకెల్ల అద్భుతం. అక్కడ 22 వేలకుపైగా పరీక్ష రాశారు. ఈ నగరంలో 12 మంది 700 పైగా మార్కులు సాధించారు. 115 మంది 650 పైగా, 259 మంది 600 పైగా స్కోర్ చేశారు. అలాగే రాజస్థాన్‌లోని విద్యాభారతి శిఖర్ సెంటర్‌లో పరీక్ష రాసిన వారిలో చాలా మంది మెరుగైన స్కోర్ సాధించారు. హర్యానాలో రోహ తక్‌లో మోడల్ స్కూల్ సెంటర్‌లో 45 మంది 600 పైగా స్కోర్ సాధించారు. ఇవి నీట్ సిత్రాల్లో కొన్ని. గతంలో హర్యానాలో ఒక సెంటర్‌లో ఆరుగురికి 720కి 720 మార్కులు రావడంతో అక్రమాలు బయటకొచ్చాయి. గ్రేస్ మార్కులు తొలగించి, ఫలితాలను సవరించాక చూస్తే 13 మంది 600 మంది పైన స్కోర్ చేయగా ఒకే ఒక్కరు 682 మార్కులు తెచ్చుకున్నారు. అక్రమాలొచ్చిన 1,563 మందికి సుప్రీం కోర్టు ప్రకారం రీఎగ్జామ్ పెడితే 813 మందే అటెండ్ అయ్యారు. ఇవన్నీ నీట్‌లో అక్రమాలు ఏ స్థాయిలో జరిగియో కళ్లకు కడుతున్నాయి.ఇప్పటి వరకు 'నీట్'లో అక్రమాలపై బుకాయిస్తూ, సన్నాయి నొక్కులు నొక్కుతూ వచ్చిన కేంద్ర బిజెపి సంకీర్ణ ప్రభుత్వం పరిస్థితి శనివారం నాటి రిజల్ట్స్‌తో కుడితిలో పడ్డ ఎలుకలా తయారైంది. మొన్న పార్లమెంట్ సమావేశాల తొలి రోజునే 'నీట్' అక్రమాలపై యావత్ విపక్షం ఎన్‌డిఎ సర్కారును సిబిఐ దర్యాప్తును చూపించి తప్పించుకోబోయింది. ప్రస్తుత బడ్జెట్‌కీ సమావేశాలు జరుగుతున్న సమయాన 'నీట్' అక్రమాలు మరింతగా వెలుగులోకి రావడంతో మోడీ సంకర్షణ ప్రభుత్వం గుక్కతిప్పుకోలేకపోతోంది. కాగా సిబిఐ తన దర్యాప్తులో భాగంగా శనివారం మరో ముగ్గురిని అరెస్ట్ చేసింది. వారితో కలిపి ఇప్పటి వరకు 21 మందిని అరెస్ట్ చేసినట్లయింది. 'నీట్' స్కాం మొత్తం బిజెపి, దాని మిత్రపక్షాలు అధికారంలో ఉన్న బీహార్, రాజస్థాన్, గుజరాత్, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాల్లోనే పురివిప్పిందని సిబిఐ ఎంక్వయిరీ ద్వారా తెలుస్తుంది. ఇది కూడా కేంద్ర బిజెపి సంకీర్ణ ప్రభుత్వాన్ని చెమటలు పోస్తోంది. అందుకే సిబిఐ దర్యాప్తు నత్తకు నడకలు నేర్పుతున్నట్లుంది. దర్యాప్తును సిబిఐకి ఇచ్చినప్పుడే ప్రతిపక్షాలు అనుమానించాయి. గతంలో మధ్యప్రదేశ్‌లో జరిగిన వ్యాపం కుంభకోణం పరిస్థితిని గుర్తుకు తెస్తుంది.యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమీషన్ (యుపిఎస్‌సి) ఛైర్మన్ మనోజ్ సోనీ ఆనూహ్య రాజీనామా కలకలం రేపుతోంది. ఇంకా ఐదేళ్ల పదవీ కాలం ఉండగానే సోనీ రాజీనామా చేయడం ఒక ఎత్తయితే, పక్షం రోజుల క్రితమే ఆయన రాజీనామా చేయగా, ఆ తర్వాత ఎన్‌డిఎ ప్రభుత్వం రహస్యంగా మరొక ఎత్తు. ట్రైనీ ఐఎస్ అధికారి పూజా ఖేద్కర్ నకిలీ సర్టిఫికెట్లతో ఉద్యోగం సంపాదించారన్న వివాదంతో యుపిఎస్‌సిలో స్కామ్‌లు జరిగినట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఈ నేపథ్యంలోనే యుపిఎస్‌సి ఛైర్మన్ సోనీ రాజీనామా తరుణంలో అక్రమాలకు నిలయంగా మారిన ఎన్‌టిఇ ఛైర్మన్ మాటేమిటన్న ప్రశ్న సహజంగానే ముందుకొస్తుంది. ఇదిలా ఉంటే, బిజెపి అత్యంత ప్రతిష్ఠాత్మకంగా చెప్పుకుంటున్న 'అగ్నిపథ్' నియామకాల్లోనూ అవకతవకలు జరిగినట్లు తాజాగా బయటకొచ్చింది. సైనిక దళాల్లో, అదీ కాంట్రాక్టు పోస్టుల రిక్రూట్‌మెంట్‌లో అక్రమాలు చోటు చేసుకోవడం బిజెపి జమాన ఎంతగా అవినీతి పంకిలంలో పొర్లాడుతోందో తెలుస్తోంది. ఇప్పటికైనా ఎండిఎ సర్కారు 'నీట్' అక్రమాలను అంగీకరించాలి. నిష్పక్షపాతంగా లోతైన విచారణ జరిపించి బాధ్యులను శిక్షించాలి. లక్షలాది మంది అభ్యర్థులకు న్యాయం చేయాలి. నిరంకుశ సంస్థగా, లోపాలకు మారుపేరుగా తయారైన ఎన్‌టిఎను రద్దు చేయాలి.

# చిక్కుల్లో ఎంవీవీ ప్రాజెక్టులు...

విశాఖపట్టణం, : రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తూ రాజకీయాల్లోకి వచ్చిన విశాఖ మాజీ ఎంపీ ఎంవీవీ సత్యనారాయణకు అసలు సిసలు సినిమా చూపిస్తోంది కూటమి ప్రభుత్వం. విశాఖలో ప్రముఖ రియల్టర్‌గా 30 ఏళ్లపాటు కష్టపడి నిర్మించుకున్న వ్యాపార సామ్రాజ్యం మనుగడే ప్రశ్నార్థకం చేస్తూ ఉచ్చు బిగిస్తోంది ప్రభుత్వం. రియలర్ట్‌గా ఉంటూ రాజకీయాల్లోకి వచ్చిన ఎంవీవీ.. 2019లో అనూహ్యంగా విశాఖ ఎంపీగా ఎన్నికయ్యారు. రాజకీయాల్లోకి వచ్చిన రెండేళ్లలోనే వైసీపీ తరఫున విశాఖ టికెట్ దక్కించుకున్న ఎంవీవీ? ప్రస్తుత విశాఖ ఎంపీ భరత్, రాజమండ్రి ఎంపీ పురందేశ్వరి, మాజీ జేడీ లక్ష్మినారాయణ వంటి ఉద్దండులను ఓడించారు. నమ్మకస్తుడైన రియలర్ట్‌గా ఆయనకున్న పేరు 2019 ఎన్నికల్లో ఎంవీవీకి బాగా పనికొచ్చిందని చెబుతుంటారు. అందుకే ఆ ఎన్నికల్లో నగరంలో నాలుగు అసెంబ్లీ నియోజకవర్గాల్లో టీడీపీ గెలిచినా, ఎంపీగా స్థానంలో ఎంవీవీ విజయం సాధించారు. ఇదంతా గతమైనా? ఆ గతంలో ఎంవీవీ వ్యవహరించిన తీరే ఇప్పుడు ఆయన వ్యాపారాలను ప్రమాదంలో పడేసిందని చెబుతున్నారు.రాష్ట్రంలోనే ఖరీదైన నగరం? పైగా అప్పటి ప్రభుత్వం పరిపాలనా రాజధానిగా చేయాలనుకున్న ప్రాంతం కావడంతో విశాఖలో రియల్ వ్యాపారాన్ని తనకు అనుకూలంగా మలచుకోవాలనుకున్నారు ఎంవీవీ? చేతిలో అధికారం ఉండటంతో విలువైన ప్రభుత్వ భూములను? వివాదాల్లో ఉన్న ప్రైవేటు స్థలాలను దక్కించుకుని రియల్ వెంచర్లు, భారీ టౌన్‌షిప్పులు నిర్మించాలని ప్లాన్ చేశారు. ఇలా ఒక్క విశాఖ నగరంలో దాదాపు 20 ప్రాజెక్టులను స్టార్ట్ చేశారు ఎంవీవీ. ఐతే తన ప్రాజెక్టులకు భూసేకరణకు సంబంధించి మాజీ ఎంపీపై పలు వివాదాలు, ఆరోపణలు ఉన్నాయి. ఐతే గత ఐదేళ్లు వైసీపీ ప్రభుత్వమే ఉండటంతో ఆయనను ఎవరూ టచ్ చేయలేకపోయారు. ఎంపీగా ఎంవీవీ చెప్పిందే శాసనం అన్నట్లు పోలీస్, రెవెన్యూ, మున్సిపల్ అధికారులు వ్యవహరించడంతో ఆయన ప్రాజెక్టులు చకచకా ముందుకు సాగిపోయాయి. ఐతే ఇప్పుడు ప్రభుత్వం మారడంతో ఆ ప్రాజెక్టులన్నీ చిక్కుల్లో పడ్డాయి.నగరంలోని ఓ పోలీసు ఉన్నతాధికారి స్థలాన్ని కాజేశారనే ఆరోపణలు ఎదుర్కొన్న ఎంవీవీ.. కూర్మన్నపాలెంలో 11 ఎకరాల్లో చేపట్టిన భారీ హౌసింగ్ ప్రాజెక్టుపైనా కొత్తగా వివాదం మొదలైంది. ఈ ప్రాజెక్టులో భూ యజమానులకు కామన్ ఏరియాతో కలిపి కేవలం 14 వేల 400 చదరపు అడుగుల ఫ్లాట్లు ఇచ్చేలా ఒప్పందం చేసుకున్నారు. 500 కోట్ల రూపాయల ప్రాజెక్టులో యజమానులకు ఇచ్చిన వాటా కేవలం 0.96% మాత్రమేనని చెబుతున్నారు. అంటే మొత్తం ప్రాజెక్టు విలువలో 99 శాతం మాజీ ఎంపీ ఎంవీవీయే కొట్టేశారని ఫిర్యాదులు వెల్లువెత్తుతున్నాయి. ఈ ప్రాజెక్టుపై గతంలో వైసీపీ నేత విజయసాయిరెడ్డి కూడా ఆరోపణలు చేయడంతో చిక్కుల్లో పడ్డారు ఎంవీవీ?కూర్మన్నపాలెం ప్రాజెక్టే కాకుండా ఎంవీవీ, ఆయన వ్యాపార భాగస్వాములు చుట్టూ ఎన్నో ఆరోపణలు వెల్లువెత్తున్నాయి. తన ప్రాజెక్టు కోసం సిరిపురం రహదారిని మూసివేయ్యడం, హయగ్రీవ భూములను బలవంతంగా లాక్కోవడం, క్రిస్టియన్ సంస్థ సీబీసీఎన్‌సీ భూముల్లో అక్రమ నిర్మాణాలపైనా వివాదాలు ఎంవీవీ వ్యాపారాలకు ముప్పుగా మారాయి.వాస్తవానికి కూటమి ప్రభుత్వం వచ్చిన మరుక్షణం నుంచే ఎంవీవీపై తిరుగుబాటు మొదలైంది. ప్రభుత్వం యాక్షన్ తీసుకోడానికి ముందే ప్రజలే స్వచ్ఛందంగా ఎంవీవీ అక్రమాలపై రోడ్డెక్కారు. ఫలితాలు విడుదలవుతున్న సమయంలోనే ఎంవీవీ మూసివేసిన రహదారిని ప్రజలే తెరిపించారు. ఈ క్రమంలో నే సిరిపురంవద్ద ఎంవీవీప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన 'ది పీక్ ప్రాజెక్ట్'ను నిలిపేయాలని స్టాప్ ఆర్డర్ జారీచేసింది జీవీఎంసీ. ఇక ఆ భూముల్లో మైనింగ్‌కుసంబంధించి అక్రమంగా తవ్వకాలు, పేలుళ్లు చేపట్టారని మైనింగ్ శాఖ ఫిర్యాదు చేసింది. ఈ ఫిర్యాదులపై ఏ క్షణంలోనైనా చర్యలు తీసుకునే అవకాశం ఉందంటున్నారు.మొత్తానికి ప్రస్తుతం ఎంవీవీ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అన్ని ప్రాజెక్టుల భవిష్యత్ ప్రమాదంలో పడ్డాయంటున్నారు. చాలా వాటికి అనుమతులు లేకపోవడం, కొన్నిచోట్ల నిబంధనలు అతిక్రమించడంతో వేల కోట్ల విలువైన ప్రాజెక్టులు పూర్తి చేయడం కష్టమేనంటున్నారు. ఇదే జరిగితే 30 ఏళ్లుగా ఆయన నిర్మించుకున్న వ్యాపార సామ్రాజ్యం కుప్పకూలిపోవడం ఖాయమనే టాక్ వినిపిస్తోంది. దీన్ని గ్రహించిన మాజీ ఎంపీ ప్రభుత్వ పెద్దలను మంచి చేసేందుకు రాయబారాలు నెరుపుతున్నట్లు తెలుస్తోంది. ఐతే ఎంవీవీ కోసం ఎవరూ లాబీయింగ్ చేయొద్దని టీడీపీ అధిష్టానం తేల్చి చెప్పేయడంతో

# మోదీ 3.0 బడ్జెట్..

న్యూఢిల్లీ, కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ పార్లమెంట్‌లో 2024-25 ఆర్థిక సంవత్సరానికి సాధారణ బడ్జెట్‌ను సమర్పించారు. ఈ బడ్జెట్ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సాధారణ బడ్జెట్ అమృతకాల్ బడ్జెట్ అని పేర్కొన్నారు. ఐదేళ్లపాటు దిశను నిర్దేశించడంతో పాటు 2047 నాటికి అభివృద్ధి చెందిన భారతదేశానికి పునాది వేస్తుందని ఆర్థిక మంత్రి పేర్కొన్నారు. ఈ సందర్భంగా రూ.48.21 లక్షలకోట్ల పరిమాణంతో కేంద్ర ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్ బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. మొత్తం ఆదాయం రూ.32.07లక్షల కోట్లుగా అంచనా వేశారు. పన్నుల ద్వారా వచ్చే ఆదాయం రూ.28.83వేలకోట్లు అంచనా వేయగా.. ద్రవ్యలోటు 4.9 శాతంగా ఉండవచ్చని తెలిపారు. అప్పులు, పన్నేతర ఆదాయాలు రూ.16లక్షల కోట్లుగా ఉండవచ్చని అంచనా వేస్తున్నామన్నారు. వ్యవసాయ ఉత్పాదకత, ఉద్యోగ కల్పన, సామాజిక న్యాయం, తయారీ, సేవలరంగాలు, పట్టణాభివృద్ధి, ఇంధన భద్రత, మౌలిక సదుపాయాలు, ఆవిష్కరణలు, పరిశోధనలు, భవిష్యత్ సంస్కరణలు అనే తొమ్మిది ప్రాధాన్య అంశాల ఆధారంగా బడ్జెట్ రూపకల్పన జరిగిందని ప్రకటించారు.

ఏపీకి వరాల జల్లు.. తెలంగాణకు మొండిచేయి.. కేంద్ర బడ్జెట్‌లోని ముఖ్యాంశాలివే..

ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి (యూనియన్ బడ్జెట్ 2025) సంబంధించిన పూర్తి స్థాయి బడ్జెట్‌ను కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ మంగళవారం లోక్ సభలో ప్రవేశ పెట్టారు. ఈ ఆర్థిక సంవత్సరంలో మిగిలిన 8 నెలల కాలానికి వార్షిక బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. సార్వత్రిక ఎన్నికలకు ముందు ఈ ఏడాది ఫిబ్రవరిలో నిర్మలమ్మ తాత్కాలిక బడ్జెట్ ప్రవేశ పెట్టిన విషయం తెలిసిందే. ఇక తాజాగా మరోసారి మోదీ ప్రభుత్వం అధికారంలోకి రావడంతో ఇవాళ ఆర్థిక సంవత్సరానికి సంబంధించి పూర్తి స్థాయి బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు.పార్లమెంట్‌లో బడ్జెట్ ప్రశపెట్టడం నిర్మలా సీతారామన్‌కు ఇది వరుసగా ఆరోసారి కావడం విశేషం. ఇక ఈ బడ్జెట్‌లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి కేంద్రం వరాల జల్లు కురిపించింది. అయితే, తెలంగాణ రాష్ట్రానికి మాత్రం మొండి చేయి చూపించింది. మరి ఈ బడ్జెట్ ముఖ్యాంశాలు (యూనియన్ బడ్జెట్ ముఖ్యాంశాలు) ఏంటో ఇప్పుడు చూద్దాం..

బడ్జెట్ ప్రసంగంలోని ముఖ్యాంశాలు..

తొమ్మిది సూత్రాల ఆధారంగా బడ్జెట్ రూపకల్పన.

- వ్యవసాయ రంగంలో ఉత్పాదకత, ఉద్యోగ కల్పన - నైపుణ్యాభివృద్ధి, సామాజిక న్యాయం, పట్టణాభివృద్ధి, ఇంధన భద్రత, ప్రాథమిక రంగం, పరిశోధన - ఆవిష్కరణలు, తయారీ - సేవలు, తర్వాత సంస్కరణలు.. ఈ తొమ్మిది సూత్రాల ఆధారంగా బడ్జెట్ రూపకల్పన.

-2024 - 25 బడ్జెట్ అంచనాలు రూ.48.21 లక్షల కోట్లు.-జీడీపీలో 4.9 శాతంగా ఉండనున్న ద్రవ్యలోటు.-వ్యవసాయ రంగంలో ఉత్పాదకత, సుస్థిరత సాధన లక్ష్యంగా చర్యలు.-ఉద్యోగాల కల్పన, నైపుణ్యాభివృద్ధికి రెండో ప్రాధాన్యత. -కూరగాయల ఉత్పత్తికి త్వరలో మెగా క్లస్టర్ల ఏర్పాటు. పప్పు ధాన్యాలు, నూనె గింజల్లో స్వయం సమృద్ధి సాధనకు చర్యలు.- రంగాన్ని సుస్థిరం కోసం సహకార నిర్మాణాత్మక విధానాలు రూకపల్పన.-వినియోగం ఎక్కువగా ఉన్న ప్రాంతాలకు కూరగాయల ఉత్పత్తి క్లస్టర్ల ఏర్పాటు. సేకరణ, సరఫరా, నిల్వకు అవసరమైన పెట్టుబడులను అందుబాటులో ఉంచడం లక్ష్యం.- దేశీయ విద్యాసంస్థల్లో ఉన్నత విద్య కోసం విద్యార్థులకు రూ.10లక్షల వరకు రుణాలు-వచ్చే ఐదేండ్లలో నైపుణ్యాభివృద్ధి సంస్థల ఏర్పాటు.- కొత్త ఉద్యోగాల కల్పనలో తొలి నెల వేతనం ప్రభుత్వం చెల్లిస్తుంది. కొత్త ఉద్యోగులకు ఈపీఎఫ్ఓ చెల్లింపుల్లో నాలుగేండ్ల పాటు ప్రోత్సాహకాలు.- ఎంప్లాయిమెంట్ ఇన్సెంటివ్‌ల కోసం మూడు పథకాలు. - అమరావతి అభివృద్ధికి రూ.15 వేల కోట్ల సాయం.. అవసరాన్ని బట్టి మరిన్ని నిధులు- పోలవరానికి పెద్దపీట.. త్వరితగతిన పూర్తి చేసేందుకు కృషి.- రాయలసీమ, ప్రకాశం, ఉత్తరాంధ్ర జిల్లాలకు ప్రత్యేక ప్యాకేజీ కింద నిధులు -విశాఖ-చెన్నై కారిడార్‌లో కొప్పర్తికి, హైదరాబాద్ %-% బెంగళూరు కారిడార్‌లో ఓర్వకల్లుకు నిధులు.-బీహార్ రాష్ట్రానికి ఆర్థిక సాయం. బహుపాక్షిక అభివృద్ధి ఏజెన్సీల నిధుల ద్వారా ఆర్థిక సాయం. బీహార్‌లో వంతెనల నిర్మాణం రూ.26 వేల కోట్లు.- వరద నివారణకు బీహార్‌కు రూ.11 వేల కోట్లు.- బీహార్, జార?ండ్, పశ్చిమ బెంగాల్, ఒడిశా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో దేవాలయ సాంస్కృతిక పరిరక్షణకు చర్యలు.-గ్రామీణ అభివృద్ధికి రూ.2.66 లక్షల కోట్ల కేటాయింపు.-ముద్ర రుణాలు రూ.10 లక్షల నుంచి రూ.20 లక్షలకు పెంపు. - 500 పెద్ద కంపెనీల్లో కోటి మందికి ఉద్యోగ కల్పన.-వంద నగరాల్లో ప్లగ్ అండ్ ప్లే తరహాలో పారిశ్రామిక పార్కులు.- 12 విస్తృతస్థాయి పారిశ్రామిక అభివృద్ధి కేంద్రాల ఏర్పాటు.-పారిశ్రామిక ప్రాంతాల్లో పనిచేసే కార్మికుల కోసం అద్దె గృహాల నిర్మాణం.- పీపీపీ విధానంలో డార్మిటరీ తరహా ఇళ్ల నిర్మాణం. - రాష్ట్రాల మౌలిక వసతుల కల్పనకు రూ.1.5 లక్షల కోట్ల వడ్డీలేని రుణాలు. - ప్రధానమంత్రి ఆస్ యోజన పథకం కింద కొత్తగా దేశంలో మూడు కోట్ల ఇండ్ల నిర్మాణం.-అప్ షోర్ మైనింగ్ కోసం కొత్త విధానం.-అన్ని పంటలకు మద్దతు ధరలు. కనీసం 50 శాతం మిగులు ఉంటే మద్దతు ధరల పెంపు. - వాతావరణ మార్పులకు అనుగుణంగా కొత్తగా తొమ్మిది వంగడాల తయారీ. వేరు శనగ, పొద్దు తిరుగుడు పువ్వుల ఉత్పత్తి పెంపునకు చర్యలు.- స్టాంప్ డ్యూటీ పెంచుకునేందుకు రాష్ట్రాలకు అనుమతి. మహిళల గృహనిర్మాణ ఆస్తులపై స్టాంప్ డ్యూటీ తగ్గింపు.- మినరల్ మిషన్ ద్వారా ఖనిజతులాల గుర్తింపు, ఎగుమతి ప్రత్యేక విధానం.-సాగర గర్భంలో ఖనిజాల అన్వేషణకు కొత్త ప్రణాళిక. - 3.1 పరిమితమైన ఆహారం, ఆహారేతర ద్రవ్యోల్బణం.-పారిశ్రామిక వివాదాల పరిష్కారానికి కొత్త ట్రిబ్యునళ్లు.- రుణ వసూళ్లకు ప్రత్యేక ట్రిబ్యునళ్ల ఏర్పాటు. - మహానగరాల పునర్నిర్మాణం కొత్త ప్రణాళిక.-మహానగరాలకు అనుబంధంగా హరిత నగరాల ఏర్పాటు.-నగర వ్యర్థ జలాల శుద్ధితో వ్యవసాయ అవసరాలకు నీరు.-నాలుగు ద్రవ్యోల్బణాన్ని పరిమితం చేయడమే ప్రభుత్వ లక్ష్యం.-ఇప్పటికే విస్తరించిన నగరాల అభివృద్ధికి సృజనాత్మక ప్రణాళిక.- పీఎం ఆవాస్ యోజన (అర్బన్) కింద కోటి మందికి లబ్ధి. రూ. 10 లక్షల కోట్ల నిధులు-మహిళలు, బాలికల సాధికారత కోసం రూ.3 లక్షల కోట్లు.- పట్టణ, నగరాల్లో, మధ్య తరగతి ఇండ్ల నిర్మాణానికి పేద నిధుల కేటాయింపు.- అసోంలో వరదల నియంత్రణ కొత్త పథకాలకు కేంద్రం ఆమోదం.-GST కారణంగా సామాన్యులపై పన్నుల భారం తగ్గింది.- మరింత సరళంగా, హేతుబద్ధంగా GST మార్పు. -25 రకాల కీలక అంశాలపై కస్టమ్ డ్యూటీ తగ్గింపు.-3 క్యాన్సర్ రకాల మందులపై కస్టమ్స్ డ్యూటీ తగ్గింపు.- ఎక్స్‌రే మెషీన్లపై జీఎస్టీ తగ్గింపు.- సోలార్ ఉత్పత్తులపై కస్టమ్ డ్యూటీ తగ్గింపు.- మొబైల్స్, మొబైల్స్ పరికరాలపై బేసిక్ కస్టమ్స్ డ్యూటీ 15 తగ్గింపు.- బంగారం, వెండి, ప్లాటినంపై కస్టమ్స్ డ్యూటీ తగ్గింపు.- లెదర్ ఉత్పత్తులపై పన్ను శాతం తగ్గింపు.

## సీబీఐ ప్యానల్ అడ్వకేట్ గా కాజిపేట స్రవంతి..

మెట్ పల్లి,మెట్ పల్లి పట్టణంలోని సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్యానల్ అడ్వకేట్ గా మెట్ పల్లి బార్ అసోసియేషన్ సభ్యురాలు, లేడి రిప్రెజెంటేటివ్ కాజీపేట స్రవంతి నియామకం అయ్యారు. దీనికి సంబంధించిన నియామక పత్రాన్ని వరంగల్ బ్యాంక్ రీజియన్ అధికారుల నుండి సోమవారం ఆమె అందుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, బ్యాంకు కి బ్యాంక్ ఖాతాతదారుల మధ్య తలెత్తినా న్యాయపరమైన సమస్యల్ని పరిష్కరించడలో పారదర్శకంగా కృషి చేస్తానని అన్నారు. ఈ నియామకం సందర్భంగా బార్ అసోసియేషన్ సభ్యులు, పలువురు నాయకులు ఆమెకు శుభాకాంక్షలు తెలిపారు.

# కమ్మ,రెడ్ల సయోధ్యే లక్ష్యం..



హైదరాబాద్,రాజకీయ పునరేకీకరణ కోసం సీఎం రేవంత్ రెడ్డి కమ్మల మద్దతు సాధించే ప్రయత్నాలు ముమ్మరం చేస్తున్నారా? కమ్మ గ్లోబల్ ఫెడరేషన్ (కేజీఎఫ్) సదస్సులో ముఖ్యమంత్రి చేసిన వ్యాఖ్యలు ఇందులో భాగమేనా? అంటే అవుననే అంటున్నారు రాజకీయ పరిశీలకులు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత బీఆరెస్‌తో ఉన్న సెటిలర్లను తమవైపు తిప్పుకొనే కార్యక్రమాలను వేగవంతం చేశారన్న చర్చ జరుగుతున్నది. రాష్ట్ర విభజనకు ముందు తెలంగాణలో ఒక బలమైన పార్టీగా టీడీపీ ఉన్నది. ఆంధ్రా సెటిలర్లు మెజార్టీగా టీడీపీతో ఉన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత టీడీపీతో ఉన్న సెటిలర్లతో పాటు టీడీపీ నేతలు మెజార్టీగా బీఆరెస్‌లో చేరారు. టీడీఎల్పీని బీఆరెస్ ఎల్పీలో విలీనం చేశారు.బీఆరెస్‌లో చేరడానికి ఇష్టం లేని రేవంత్ రెడ్డి, సీతక్క, వేం నరేందర్ రెడ్డి లాంటి నాయకులు తరువాత కాలంలో కాంగ్రెస్‌లో చేరారు. అయితే రాష్ట్ర ఏర్పాటు నుంచి 10 ఏళ్లపాటు అధికారంలో ఉన్న బీఆరెస్‌తో ఉండి తమ రాజకీయ, వ్యాపార ప్రయోజనాలు పొందిన సెటిలర్లు, ముఖ్యంగా కమ్మలు తాజాగా కాంగ్రెస్‌కు దగ్గరయ్యే ప్రయత్నం చేస్తున్నారన్న అభిప్రాయాలు వినిపిస్తున్నాయి. ఇదే సమయంలో రాజకీయంగా బలం పెంచుకునే పనిలో రేవంత్ ఉన్నారు. ఈ మేరకు రాజకీయ శక్తుల పునరేకీకరణలో భాగంగా తెలంగాణలో హైదరాబాద్‌తోపాటు వివిధ జిల్లాల్లో సెటిలైన కమ్మ సామాజిక వర్గాన్ని కాంగ్రెస్ ప్రభుత్వానికి మద్దతుగా నిలబెట్టుకునే ప్రయత్నాలు ముమ్మరంగా చేస్తున్నారు. ఇప్పటికే బీఆరెస్ నుంచి శేరిలింగంపల్లి ఎమ్మెల్యేగా గెలిచిన అరికెపూడి గాంధీని కాంగ్రెస్‌లో చేర్చుకున్నారు. మిగతా ఎమ్మెల్యేలను చేర్చుకునే ప్రయత్నాలు చేస్తున్నారు.

వ్యాపారాలు అమరావతికి తరలకుండా వ్యూహం

తెలంగాణలో వివిధ రంగాలలో పెద్ద ఎత్తున వ్యాపారాలు చేస్తున్న కమ్మ పెట్టుబడి దారులను కూడా కాంగ్రెస్‌కు మద్దతుగా నిలిచేందుకు ముఖ్యమంత్రి ప్రయత్నాలు చేస్తున్నారని పలువురు చెబుతున్నారు. వారు ఇక్కడే వ్యాపారాలు చేసుకోవచ్చునన్న భరోసా ఇచ్చే ప్రయత్నం చేస్తున్నారని అంటున్నారు. అందుకే హైదరాబాద్ కేంద్రంగా జరిగిన కమ్మ గ్లోబల్ ఫెడరేషన్( కేజీఎఫ్) కార్యక్రమానికి సీఎం రేవంత్ రెడ్డి వెళ్లారని, కమ్మలకు దగ్గరయ్యే ప్రయత్నం చేశారని చెబుతున్నారు. కమ్మలకు రెడ్లు వ్యతిరేకం కాదనే సంకేతాన్ని ఇచ్చారు. కమ్మలు, రెడ్లు కలిసి సయోధ్యగా ఉండి అభివృద్ధి కార్యక్రమాలలో పాలుపంచుకుందామన్న సందేశాన్ని ఇచ్చారు.

ఏపీలో కమ్మ, రెడ్ల మధ్య విభేదాలు

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజకీయాలలో రోడ్లకు, కమ్మలకు మధ్య తీవ్ర వైరుధ్యాలు న్నాయి. అక్కడి రాజకీయాలు మెజార్టీగా కులాల ప్రాతిపదికన జరుగుతాయన్నది బహిరంగ రహస్యమే. అయితే తెలంగాణలో అలాంటి వైరుధ్యాలు లేవన్న సంకేతాన్ని రేవంత్ రెడ్డి ఇచ్చారని అంటున్నారు. ఏపీలో టీడీపీ అధికారంలోకి వచ్చిన తరువాత కమ్మలు తమ వ్యాపారాలను ఇకపై అమరావతి కేంద్రంగా చేస్తారన్న చర్చ కూడా ఉంది. ఇదే జరిగితే హైదరాబాద్‌లో రియల్ ఎస్టేట్‌తోపాటు ఇతర వ్యాపారాలపై కొంత ప్రభావం పడే అవకాశం ఉందన్న అభిప్రాయం కూడా వ్యక్తమవుతోంది. ఇలాంటి సమయంలో కమ్మలకు, ఇతర ఆంధ్రా సెటిలర్లకు ఇక్కడ వ్యాపారాలు నిక్షేపంగా చేసుకోవచ్చునని, తమ మద్దతు ఉంటుందన్న సంకేతాన్ని సీఎం రేవంత్ రెడ్డి ఆ సమావేశానికి హాజరవడం ద్వారా ఇచ్చారన్న చర్చ రాజకీయ వర్గాలలో జరుగుతోంది.

# కొనేదెలా..?...తినేదెలా..?

హైదరాబాద్,కూరగాయలు మండుతున్నాయి.సామాన్యుడు, మధ్య తరగతి ప్రజల బడ్జెట్ ఇది మించిపోతోంది. ఏది ముట్టుకున్నా రూ. 80-100లు పలుకుతోంది. ఇక ఏం తింటాం.. ఏం కొంటామని జనం అసహనం వ్యక్తం చేస్తున్నారు. కేజీ కొనేవారు పావు కిలోతో సర్దుకుంటున్నారు.ఇతర రాష్ట్రాల్లో వర్షాల వల్ల అక్కడ దిగుబడి తగ్గింది..సరుకు దిగుమతి కూడా తక్కువగా వచ్చిందని మార్కెట్ వర్గాలు చెబుతున్నాయి. ఉల్లి ఘాటెక్కింది.. వెల్లుల్లి వం టింటి లోపలికి రానని లొల్లి చేస్తుంది. టమాట వండకుండానే కుతకుత మంటుంది. ఏ కూరగా యాలు కొనాలన్నా రూ. 100 తక్కువ పలకడం లేదు. కిలో కొనే వారు పావు కిలోతోనే సరిపెట్టు కుంటున్నారు. రూ. 500తో మార్కెట్‌కు వెళితే సంచి నిండడంలేదు. నిరుపేదలు కూరగాయలు కొనలేక పప్పుచారుతోనే సరిపెట్టుకుంటున్నారు.కొండంపేట,కుంభంపల్లి,ఇప్పలపల్లి గ్రామాల్లో ప్రతి సంవత్సరం సుమారు 20 ఎకరాల్లో రైతులు కూరగాయలు సాగు చేసేవారు.కోతలు బెడదతో కూరగాయల సాగు తగ్గించారు. మంథని,పెద్దపల్లి,గోదావరిఖని తదితర పట్టణాల నుంచి రోజూ కూరగాయలు వస్తుంటాయి. వర్షాల వల్ల దిగుబడి లేక ఇతర రాష్ట్రాల నుంచి దిగుమతి తగ్గడంతో ధరలు ఆకాశాన్ని అంటాయి. ఏది కొనలన్నా కిలో రూ. 100 తక్కువ పలకడం లేదు.వ్యాపారులు టమాట, బెండకాయ, చిక్కుడు, గోరు చిక్కుడుతో పాటు ఆకు కూరలు, కర్నాటక, మహారాష్ట్ర నుంచి క్యాబేజీ, కాలీ ఫ్లవర్, ఉల్లిగడ్డ, వెల్లుల్లి, క్యారెట్, బీట్రూట్, బీర కాయ, టమాటా పట్టణ మార్కెట్ కు వస్తుంటాయి. వానాకాలం ప్రారంభంలో వర్షాలు లేవు.



ప్రస్తుతం విపరీతమైన వానలు కురుస్తుండటం వల్ల పంట దిగుబడి పడిపోయింది. రైతులు నష్టపోగా ప్రజలపై అధికభారమవుతుంది.కూరగాయలు కిలో రూ. 100 తక్కువ పలకడం లేదు. వెల్లుల్లి రూ కిలో. 240, అల్లం రూ. 150 పలు కుతోంది. మొన్నటి వరకు ధరలో ఉన్న ఉల్లి ప్రస్తుతం పెరిగింది. బిన్నీస్, బీరకాయ, క్యాబ్సికం, చిక్కుడు ఇతర కూరగాయలు కిలో రూ. 80 పలకడం లేదు. టమాటా ధరలు దిగిరావడం లేదు. ప్రస్తుతం మార్కెట్లో టమాటా కిలో రూ. 80 పలుకుతుంది. పచ్చి మిర్చి కిలో రూ. 120 వరకు పలుకుతుంది.

# గుస్సా మీద ఉన్న ఆరెస్సెస్‌కు మోదీ సర్కారు తీపి కానుక!



న్యూఢిల్లీ: వివిధ ప్రభుత్వ విభాగాలను, సంస్థలను ఆరెస్సెస్ అనుకూల వాదులతో నింపివేస్తున్నదన్న విమర్శల నేపథ్యంలో కేంద్రంలోని ఎన్డీయే ప్రభుత్వం మరో సంచలన నిర్ణయం తీసుకున్నది. ఆరెస్సెస్ కార్యకలాపాల్లో ప్రభుత్వ ఉద్యోగులు పాల్గొనటాన్ని నిషేధిస్తున్న ఉత్తర్వులను ఎత్తివేసింది. దీంతో ఇకపై ప్రభుత్వ ఉద్యోగులు నిరాటంకంగా సంఘ్ కార్యక్రమాల్లో పాలుపంచుకునేందుకు మార్గం సుగమం చేసింది. ఈ మేరకు సిబ్బంది వ్యవహారాల శాఖ ఒక ఉత్తర్వు వెలువరించింది. జూలై 9వ తేదీతో ఉన్న ఈ ఉత్తర్వులు దేశంలో రాజకీయంగా తీవ్ర సంచలనం రేపుతున్నాయి. 58 ఏళ్ల క్రితం విధించిన రాజ్యాంగేతర ఉత్తర్వును మోదీ నేతృత్వంలోని ప్రభుత్వం ఉపసంహరించిందని బీజేపీ నేత అమిత్ మాలవీయ ఎక్స్‌లో ధృవీకరించారు.గోవధకు వ్యతరేకంగా 1966 నవంబర్ 7న పార్లమెంటు వద్ద పెద్ద ఎత్తున ఆందోళన జరిగిందని, ఆరెస్సెస్, జనసంఘ్ అప్పట్లో లక్షల మందిని సమీకరించడంతో వణికిపోయిన అప్పటి ఇందిరాగాంధీ ప్రభుత్వం ప్రభుత్వ సిబ్బంది ఆరెస్సెస్‌లో చేరడాన్ని నిషేధిస్తూ ఉత్తర్వులు జారీ చేశారని ఆయన పేర్కొన్నారు. ఇటీవలి కాలంలో ఆరెస్సెస్ నాయకులు బీజేపీ నాయకుల వ్యవహార శైలిపై సూటిగానే పరోక్ష వ్యాఖ్యలు చేస్తున్న విషయం తెలిసిందే. బీజేపీ పనితీరుతో మాతృసంస్థ సంతృప్తిగా లేదనే అభిప్రాయాల ఉన్న నేపథ్యంలో సంఘ్ నేతలను ప్రసన్నం చేసుకునేందుకే ఈ ఉత్తర్వులు ఎత్తివేశారన్న వాదనలు వినిపిస్తున్నాయి.నిషేధం ఎత్తివేతపై దేశవ్యాప్తంగా వివిధ వర్గాల నుంచి తీవ్ర వ్యతిరేకత వస్తున్నది. ఆరెస్సెస్ స్థాపించి 2025 నాటికి వందేళ్లు పూర్తికానున్న నేపథ్యంలో మోదీ ప్రభుత్వం ఇప్పుడే సంబురాలు ప్రారంభించిందని రచయిత, బ్లాగర్, కవి, రాజకీయ విశ్లేషకుడు రాజు పరులేకర్ పేర్కొన్నారు. ఇప్పుడు ప్రభుత్వ ఉద్యోగుల్లో అనేక మంది ఆరెస్సెస్ సిద్ధాంతాల కోసం బాహాటంగానే పనిచేయచ్చని వ్యాఖ్యానించారు. జీవోలో పేర్కొన్న 'గవర్నమెంట్ సర్వెంట్' అనే పదాన్ని ప్రత్యేకంగా ప్రస్తావిస్తూ.. ఇది మంత్రులకు కూడా వర్తిస్తుందని పేర్కొన్నారు.ఇకపై ప్రభుత్వ కార్యాలయాల్లో ఆరెస్సెస్ బ్యానర్లు, పోస్టర్లు, చిహ్నాలు, సాహిత్యం వంటివి దొరుకుతాయని ఎద్దేవా చేశారు. రాజ్యాంగానికి వ్యతిరేకమైన సిద్ధాంతాలు, ఆకాంక్షలు కలిగిన ఆరెస్సెస్‌లో సభ్యులుగా ఉండే గవర్నమెంట్ సర్వెంట్స్.. రాజ్యాంగాన్ని కాపాడుతామని ఎలా ప్రమాణం చేయగలరని ప్రశ్నించారు. ఇప్పుడు ఆరెస్సెస్ సభ్యులను ప్రభుత్వం నేరుగా ఉద్యోగాల్లోకి రిక్రూట్ చేసుకుంటుందన్న ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. మొత్తం వ్యవస్థను బీజేపీ హైజాక్ చేయాలని చూస్తున్నదని పలువురు నెటిజన్లు వ్యాఖ్యానిస్తున్నారు. బీజేపీ అసలు ఆట ఇప్పుడే మొదలుకానున్నదా? అనే సందేహాలు వ్యక్తం చేస్తున్నారు.ఎన్డీయే ప్రభుత్వ నిర్ణయంపై ప్రతిపక్షాలు తీవ్ర స్థాయిలో స్పందించాయి. ఇక ప్రభుత్వ ఉద్యోగులు నిక్కర్లు వేసుకుని కార్యాలయాలకు రావచ్చని కాంగ్రెస్ పార్టీ వ్యాఖ్యానించింది. ఉద్యోగులు ఆరెస్సెస్‌లో భాగంగా ఉంటే వారు దేశానికి విశ్వసనీయులుగా ఉండలేరని ఎంఐఎం అధినేత, ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ అన్నారు. ఈ ఆదేశాలు దేశ ఐక్యతకు వ్యతిరేకమని చెప్పారు. 'రాజ్యాంగాన్ని, జాతీయ పతాకాన్ని, జాతీయ గీతాన్ని ఆమోదించనందుకే ఆరెస్సెస్‌ను గతంలో నిషేధించారు. దేశంకంటే హిందూత్వమే తనకు ఎక్కువని ప్రతి ఆరెస్సెస్ సభ్యుడు ప్రతిజ్ఞ చేస్తాడు. ప్రభుత్వ ఉద్యోగి ఆరెస్సెస్ సభ్యుడైతే అతడు దేశం పట్ల విశ్వసనీయతతో ఉండలేడు' అని అయన ఎక్స్‌లో స్పందించారు.మహాత్మాగాంధీని ఆరెస్సెస్ సభ్యుడు నాథూరాం గాడ్సే హత్య చేసిన అనంతరం 1948లో ఆ సంస్థను కేంద్ర ప్రభుత్వం నిషేధించింది. 'గాంధీ హత్యానంతరం ఆరెస్సెస్‌ను సర్దార్ పటేల్ 1948లో నిషేధించారు. అయితే.. మంచిగా ఉంటామన్న హామీ మేరకు నిషేధాన్ని తర్వాత తొలగించారు. అప్పటికీ ఆరెస్సెస్ నాగపూర్‌లోని తన ప్రధాన కార్యాలయంలో ఎన్నడూ త్రివర్ణ పతాకాన్ని ఎగురవేయలేదు' అని కాంగ్రెస్ నేత జైరాం రమేశ్ తెలిపారు. ఈ ఉత్తర్వులు ఎత్తివేసిన సమయాన్ని ఆయన ప్రత్యేకంగా ప్రస్తావించారు. '2024 జూన్ 4 తర్వాత 'స్వీయ అభిషిక్త నాన్ బయొలాజికల్' ప్రధానికి, ఆరెస్సెస్ మధ్య సంబంధాలు దెబ్బతిన్నాయి.వాజ్‌పేయి హయాంలో కూడా ఉన్న ఈ 58 ఏళ్ల నిషేధాన్ని జూలై 9, 2024న ప్రధాని ఎత్తివేశారు' అని పేర్కొన్నారు. 'బహుశా అధికారులు ఇప్పుడు నిక్కర్లు వేసుకుని కూడా విధులకు హాజరుకావచ్చునేమో' అని జైరాం రమేశ్ సెటైర్ వేశారు. 2016లో ఖాకీ ప్యాంట్స్‌కు మారడానికి ముందుక ఆరెస్సెస్ సభ్యులు ఖాకీ నిక్కర్లు ధరించేవారు. దీన్ని ఉద్దేశించి జైరాం రమేశ్ ఈ వ్యాఖ్య చేశారు.ఇదిలా ఉంటే.. ప్రభుత్వ చర్యను ఆరెస్సెస్ స్వాగతించింది. దేశ ప్రజాస్వామిక వ్యవస్థను ఈ చర్య మరింత బలోపేతం చేస్తుందని వ్యాఖ్యానించింది. గత ప్రభుత్వాలు సొంత రాజకీయ ప్రయోజనాలకోసమే గతంలో నిషేధం విధించాయని విమర్శించింది.

# ఎవరి వ్యూహాలు వారివి

హైదరాబాద్, : తెలంగాణ రాజకీయాల్లో ఇప్పుడు హాట్ టాపిక్ బీఆర్ఎస్ భవిష్యత్ . ఆ పార్టీ బీజేపీతో టై అప్ కోసం చర్చలు జరుపుతోంది. కుదిరితే పొత్తు లేకపోతే విలీనం అన్నట్లుగా ఢిల్లీలో ఒక రౌండ్ చర్చలు ముగిశాయని ప్రచారం జరుగుతోంది. ఈ అంశంపై బీఆర్ఎస్ పార్టీ చీఫ్ కేసీఆర్ ను.. మజ్లిస్ చీఫ్ అసదుద్దీన్ ఓవైసీ కూడా ప్రశ్నించారు. స్పందించాలని డిమాండ్ చేశారు. కానీ బీఆర్ఎస్ వైపు నుంచి ఎలాంటి స్పందనా రావడం లేదు. ఈ కారణంగా ఇవాళ కాకపోతే రేపైనా బీఆర్ఎస్ , బీజేపీ విలీనం లేదా పొత్తులు ఖాయమని నమ్ముతున్నారు. ఈ పరిణామం వల్ల బీజేపీ ఎంత లాభ పడుతుందన్న సంగతి పక్కన పెడితే.. అస్థిత్వానికే ముప్పు వచ్చే ప్రమాదమున్నా ఎందుకు బీఆర్ఎస్ తొందరపడుతోంది ? . ఎలాంటి ప్రయోజనాలను ఆశిస్తోంది ? అన్నది పెద్ద పజిల్ గా మారింది. ఢిల్లీ లిక్కర్ స్కాంలో కవిత అరెస్ట్ అయి నాలుగు నెలలు దాటింది. ఆమె తీహార్ జైల్లోనే ఉన్నారు. ఆమెను బయటకు తీసుకు రావడానికి కేసీఆర్ రాజకీయ వ్యూహాల పరంగా ప్రయత్నిస్తున్నారని అందుకే బీజేపీతో సంబంధాల దిశగా చర్చలు జరుగుతున్నాయని ఎక్కువ మంది చెప్పుకుంటున్నారు. అయితే ఒక్క బెయిల్ కోసం పార్టీని త్యాగం చేస్తారని ఊహించలేరు. కవితను ఇంకా ఎంతో కాలం జైల్లో పెట్టలేరని..న్యాయవర్గాలు అంచనా వేస్తున్నాయి. ఇటీవల కేజ్రీవాల్ కు కూడా సుప్రీంకోర్టు ఈడీ కేసులో బెయిల్ మంజూరు చేసింది. అలాగే కవితకూ బెయిల్ వచ్చే అవకాశాలు ఉన్నాయి. కేసులో చార్జిషీట్ల పేరుతో ఇంత కాలం జైల్లో పెట్టలేరని ... అటూ ఇటూగా జైలు నుంచి వచ్చేస్తారని అనుకుంటున్నారు. మరి ఇలాంటి సమయంలో పార్టీని .. కేవలం కవిత కోసమే బీజేపీ తో పొత్తుల కోసం వెళ్తారని అనుకోవడం లేదు. కేసీఆర్ ఫామ్ హౌస్‌లో ఆ మధ్య కొంత మంది పార్టీ నేతల్ని కలిశారు. పార్టీ త్వరలో అధికారంలోకి వస్తుందని వారికి ధైర్యం చెప్పారు. అయితే చాలా మంది ఈ విషయంలో క్యాడర్ కు భరోసా ఇవ్వడనికి చెప్పారని అనుకున్నారు. కానీ కేసీఆర్ మాత్రం అలాంటి ప్లాన్ లో ఉన్నారని బీజేపీతో చర్చల గురించి బయటకు వచ్చిన తర్వాత క్లారిటీ వచ్చింది. బీజేపీతో అయితే పొత్తులు పెట్టుకుని లేకపోతే విలీనం చేసి అయినా సరే కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కూలగొట్టి.. సంకీర్ణ ప్రభుత్వాన్ని అయినా ఏర్పాటు చేయాలన్న ఆలోచనలో కేసీఆర్ ఉన్నారని చెబుతున్నారు. అధికారికంగా బీఆర్ఎస్‌కు 38 మంది ఎమ్మెల్యేలు ఉన్నారు. బీజేపీకి ఎనిమిది మంది ఉన్నారు. ఈ రెండు పార్టీలు కలిసినా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయలేరు. కానీ కేసీఆర్.. అరవై మంది ఎమ్మెల్యేలను తీసుకుని



వచ్చేందుకు సిద్ధంగా ఉన్నానని ఓ సీనియర్ నేత తనకు ఫోన్ చేశారని ఆయన గతంలో చెప్పారు. బీజేపీ తల్చుకుంటే ఆపరేషన్ కమల్ ప్రారంభిస్తే.. కాంగ్రెస్ ఎమ్మెల్యేల్ని ఆకర్షించడం పెద్ద పనేమీ కాదని ఎక్కువ మంది భావన. ఈ ఆలోచనలతోనే కేసీఆర్ బీజేపీతో కలిసిపోయేందుకు సిద్ధమయ్యారని అంటున్నారు. తర్వాత ఎన్నికల వరకూ ఉంటే.. సర్వైవ్ అవుతామా లేదా అన్నది చెప్పలేరు..కానీ ఇప్పుడు అధికారంలోకి పొత్తులు పెట్టుకుని అయినా వస్తే..చాలా సమస్యలు పరిష్కారం అవుతాయన్న ఆలోచనలో కేసీఆర్ ఉన్నారని అనుకోవచ్చు. కాంగ్రెస్ పార్టీ త్వరగానే కేసీఆర్ వ్యూహాన్ని పసిగట్టినట్లుగా ఉంది. చేతులు కాలేదాకా ఊరుకోవడం కన్నా వెంటనే ప్రభుత్వాన్ని కాపాడుకోవడం మంచిదన్న ఉద్దేశంతో రంగంలోకి దిగిపోయారు. ఇప్పటికే పది మంది ఎమ్మెల్యేలను చేర్చేసుకున్నారు. ఆ మేరకు బీఆర్ఎస్ బలం తగ్గిపోయింది. మరో పది మందికిపైగా కాంగ్రెస్ లో చేరుతారన్న ప్రచారమూ ఉంది. అంటే.. మొత్తంగా బీఆర్ఎస్ వైపు తగ్గిపోయే బలం కాంగ్రెస్ వైపు చేరుతోంది. నలభై మంది కాంగ్రెస్ ఎమ్మెల్యేలను ఆకర్షిస్తే తప్ప.. ప్రభు?తవాన్ని ఇబ్బంది పెట్టలేని పరిస్థితి వచ్చింది. అంటే కేసీఆర్ అంచనాలు తలకిందులు అయినట్లే. బీజేపీతో చర్చలను చూపించి.. కొంత మంది ఎమ్మెల్యేలను ఆపగలుగుతున్నారు కానీ.. ఆ విషయంపై స్పష్టత వస్తే మరికొంత మంది ఎమ్మెల్యేలు అదే బాట పడతారని అంచనా వేస్తున్నారు. మొత్తంగా కేసీఆర్ తీసుకున్న నిర్ణయాలు ఒకప్పుడు ఆయనను అపర చాణక్యుడిగా అందరి ముందు నిలబెట్టేవి. కానీ ఇప్పుడు రివర్స్ అవుతున్న సూచనలు కనిపిస్తున్నాయి.

# రైజింగ్ లో అమరావతి భూములు



విజయవాడ, : ఏపీలో ప్రభుత్వం మారడంతో అనుకున్నట్లుగానే అమరావతి చుట్టుపక్కల రియల్ ఎస్టేట్ వ్యాపారం పుంజుకుంటోంది. టీడీపీ అధికారంలోకి రాగానే అమరావతిని దారిలో పెట్టాలని ప్రయత్నిస్తోంది. ప్రస్తుతం జంగిల్ క్లియరెన్స్ చేస్తున్నారు. అది అయిపోగానే.. గతంలో నిర్మాణలు మధ్యలో ఆగిపోయిన భవనాల పటిష్టతపై నివేదికలు తెప్పించుకుని.. వాటి నిర్మాణాలను పునంప్రారంభించనున్నారు. అంటే ఇంకా నిర్మాణాలు ప్రారంభం కాలేదు. కానీ పట్టాలెక్కడం ఖాయమన్న నమ్మకంతో రియల్ ఎస్టేట్ వ్యాపారం పుంజుకుంది . కొనుగోలుదారులు .. అమ్మకం దారులు ఎక్కువగా ఉండటంతో రిజిస్ట్రేషన్లు పెరుగుతున్నాయి. రాజధాని గ్రామాల్లో భూముల అమ్మకాలు కకొనుగోలు ఊపందుకుంటోంది. జూన్ మొదటి వారం నుంచి క్రయవిక్రయాలు పెరగడంతో దరలు కూడా పెరుగుతూ వస్తున్నాయి. ఎన్నికల ఫలితాలు రాక ముందు మెట్ట ప్రాంతంలో గజం రూ. 20 వేలు నుంచి 25 వేలు వరకు అమ్మకాలు జరిగాయి. ఇప్పుడు రూ. 35 నుంచి రూ. 40 వేలకు పెరిగింది. మాగాణి భూముల్లో పోయిన సంసంవత్సరం గజం రూ. 30 వేల నుంచి రూ. 35 వేలు ఉండగా, ఇప్పుడు ఏకంగా రూ. 50 వేల నుంచి రూ. 60 వేలకు చేరుకుంది. ఈ స్థాయిలో ధర పెరగడంతో ఇంత కాలం వేచి చూసిన వాళ్లు అమ్ముకుంటున్నారు. రిజిస్ట్రేషన్లు కూడా భారీగా పెరుగుతున్నాయి. తుళ్లూరు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం పరిధిలో గత నెలలో 280 రిజిస్ట్రేషన్లు జరిగాయ. కానీ గత పది రోజుల్లోనే 108 రిజిస్ట్రేషన్లు జరిగినట్లుగా తెలుస్తోంది. 2015లో భూసమీకరణ ద్వారా రైతుల నుంచి 34,772 ఎకరాలను తీసుకుంది. రైతులకు అభివృద్ధి చేసిన రిటర్నబుల్ ప్లాట్లు ఇస్తామని ప్రకటించింది. మూడేళ్లలో రిటర్నబుల్ ప్లాట్లు ఇస్తామని సిఆర్‌డిఎ చట్టంలో పేర్కొంది. టీడీపీ ప్రభుత్వం కొంత మందికి ఇచ్చింది. వైసీపీ రావడంతో ఆ ప్రక్రియ ఆగిపోయింది. ఐదేళ్లుగా ప్రక్రియ ముందుకు సాగలేదు. జగన్ మూడు రాజధానుల విధానం ప్రకటించడంతో రియల్ ఎస్టేట్ పడిపోయిదం?. భూముల క్రయవిక్రయాలు తగ్గిపోయాయి. టీడీపీ రావడంతో అమరావతికి కొత్త కళ సంతరించుకుంటుందని భావించి పలువురు రియల్టర్లు, ధనికులు, వ్యాపారవేత్తలు రాజధానిలో భూముల కొనుగోలు చేస్తున్నారు. భూములిచ్చిన రైతులు తమ ప్లాట్లను విక్రయించుకుంటున్నారు. మెట్ట ప్రాంతంలో ఎకరా భూమి ఇచ్చిన రైతుకు వెయ్యి గజాలు నివాస స్థలం, , 200 గజాలు కమర్షియల్ స్థలం ఇస్తున్నారు. రీబు భూమి ఇచ్చిన రైతులకు 1200 గజాలు నివాస స్థలం , 250 గజాలు కమర్షియల్ ల్యాండ్ కేటాయిస్తూ ప్రభుత్వం సంబంధిత పత్రాలను రిజిస్ట్రేషన్ చేసింది. మొత్తం 54 వేల ప్లాట్లు రైతులకు రిటర్నబుల్‌గా ఇచ్చింది.

# తడిసి ముద్దవుతున్న వరంగల్

వరంగల్, : బంగాళఖాతంలో ఏర్పడిన వాయుగుండం కారణంగా ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా జోరు వర్షాలు కురుస్తున్నాయి. ముఖ్యంగా జయశంకర్ భూపాలపల్లి, ములుగు జిల్లాల్లో వర్షాల తీవ్రత ఎక్కువగా ఉండగా, ములుగు జిల్లా ఏటూరునాగారం మండలం రామన్నగూడెం పుష్కర్ ఘాట్ సమీపంలో గోదావరి కరకట్టకు ప్రమాదం పొంచి ఉందివర్షాల నేపథ్యంలో గోదావరిలో నీటి ప్రవాహం పెరగగా, రామన్నగూడెం వద్ద కరకట్ట కోతకు గురవుతోంది. దీంతో ఏటూరు నాగారం, మంగపేట మండలాల్లోని గోదావరి తీర ప్రాంత గ్రామాల్లో భయాందోళన వ్యక్తమవుతోంది. ముఖ్యంగా ఏటూరు నాగారం మండలంలోని బెస్త వాడ, ఎస్సీ కాలనీ, రామన్నగూడెం, కొత్తూరు, బుట్టాయిగూడెం; మంగపేట మండలంలోని పోదూరు, అక్కినపల్లి, కమలాపూర్, వాడగూడెం, రమణక్కపేట, కత్తిగూడెం, గుడ్డేలుగుల పల్లి, మంగపేట, బోర్ నర్సాపూర్ గ్రామాలను తరచూ వరదలు వణికిస్తుండగా, కరకట్ట కోతకు గురవుతుండటంతో ఆయా గ్రామాల ప్రజలు భయాందోళన చెందుతున్నారు.ములుగు జిల్లాలోని గోదావరి తీర ప్రాంతంలో కరకట్ట నిర్మాణం, మరమ్మతు పనులకు గతంలోనే ప్రభుత్వం దాదాపు రూ.వంద కోట్లకుపైగా నిధులను మంజూరు చేసింది. ఈ మేరకు రామన్నగూడెం వద్ద జియో ట్యూబ్స్ తరహాలో నిర్మాణం చేపట్టేందుకు ప్రణాళికలు రచించారు.కాగా ఇటీవల వరదల నేపథ్యంలో పనులు నిలిచిపోగా, మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలకు గోదావరి ఉధృతంగా ప్రవహిస్తోంది. ఈ నేపథ్యంలో ములుగు జిల్లా రామన్నగూడెం వద్ద కరకట్ట కొద్దికొద్దిగా కోతకు గురవుతోంది. దీంతో ఆ చుట్టుపక్కల గ్రామాల ప్రజల్లో భయాందోళన వ్యక్తమవుతోంది. స్థానికులు సమస్యను ఇరిగేషన్ ఆఫీసర్ల దృష్టికి తీసుకెళ్లడంతో ఆదివారం యుద్ధప్రాతిపదికన పనులు చేపట్టారు.కరకట్ట కోతకు గురవకుండా మరమ్మతు పనులు చేయిస్తున్నారు. ఇప్పటికే గోదావరిలో నీటి ప్రవాహం క్రమక్రమంగా పెరుగుతుండగా, మరో రెండు రోజుల పాటు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించడంతో ఆఫీసర్లు అలర్ట్ అయ్యారు. ఈ



మేరకు లోతట్టు గ్రామాల్లోని ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు.ములుగు జిల్లాలో భారీ వర్షాల నేపథ్యంలో స్థానిక ఎమ్మెల్యే, రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ మంత్రి సీతక్క ఆదివారం క్షేత్రస్థాయిలో పర్యటించారు. జాకారం, గట్టమ్మ ఆలయం మధ్యలో జరుగుతున్న బ్రిడ్జి నిర్మాణ పనులను పరిశీలించారు.వర్షంలోనే లోతట్టు ప్రాంతాలను పరిశీలించి ఆఫీసర్లకు తగిన ఆదేశాలు ఇచ్చారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ మూడు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, జాతీయ రహదారిపై నిర్మిస్తున్న బ్రిడ్జి నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు.ప్రజల రవాణా సౌకర్యాలకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని, ములుగు జిల్లాకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేయడంతో ప్రజలు అవసరం ఉంటే తప్ప బయటకు ఎవ్వరూ రావద్దని సూచించారు. ముఖ్యంగా వాగులు, వంకలు పొంగి పొర్లుతున్న నేపథ్యంలో చేపల వేటకు వెళ్లకూడదన్నారు. లోతట్టు ప్రాంతాల్లో ఉన్న ప్రజలను సురక్ష ప్రాంతాలకు తరలించే విధంగా ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసిందని, జిల్లా అధికారులు

Printed, Published and Owned by UPPUGALLA SANTHOSH KUMAR H.NO. 10-19/286/1, RAVINDRA NAGAR COLONY, NAGARAM VILLAGE, KEESERA MANDAL, DIST.RANGA REDDY, PIN -500083, TELANGANA, Printed at SRI SAI GRAPHICS 9-52/3, ROAD NO.8, S.V.NAGAR, NAGARAM KEESARA, DIST. RANGA REDDY, PIN -500083, TELANGANA . RNI No : TELTEL/2015/66279 Editor : UPPUGALLA SANTHOSH KUMAR Cell : +918247019090. Email : agranetha@gmail.com